మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 12 జనవరి 2025 పేజీలు 8

# వడ్డే ఓబన్న గొప్ప ధైర్య సాహసశీలి

## - వడ్డెరల సమస్యల పరిష్కారానికి కృషి - ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఆంగ్లేయులతో అలుపెరుగని పోరాటం చేసిన స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న అందరికీ ఆదర్శప్రాయుడని ఆయన ధైర్య సహాసాలు అందరికీ ఆదర్శం అవ్వాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు ఓబన్న 209వ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వడ్డెర జాతి బలోపేతానికి, సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి పరిష్కార చర్యలు చేపడతారని ఎమ్మెల్యే సంఘం సభ్యులకు హామీ ఇచ్చారుకార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, సంగం నాయకులు వడ్డే కృష్ణయ్య, సంఘం సభ్యులు వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

- రాష్ట్రవ్యాప్తంగా నత్తనడకన ఎల్ఆర్ఎస్
- మునిసిపాలిటీల్లో ఇంటి పన్నుల వసూళ్ల జాప్యం
- మునిసిపాలిటీలలో సిబ్బంది కొరతను తీరుస్తాం
- అభివృద్ధి పనులకు ప్రజల సహకారం అవసరం
- రాష్ట్ర మున్సిపల్ శాఖ కమిషనర్, సిడిఎంఏ డైరెక్టర్ టీ. కే. శ్రీదేవి



**అమరచింత, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో ఇంటి పన్నులను వసూలు చేయడంలో పూర్తిగా జాప్యం జరుగుతున్నదని రాష్ట్ర మున్సిపల్ శాఖ కమిషనర్, సిడిఎంఏ. టీకే. శ్రీదేవి అసహనం వ్యక్తం చేశారు. శనివారం అమరచింత మున్సిపాలిటీ కార్యాలయాన్ని టీ కే శ్రీదేవి సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని పాలకవర్గానికి హామీ ఇచ్చారు. అమరచింత నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే రహదారిని బైపాస్ రోడ్డును నిర్మాణం కై రాష్ట్ర హైకోర్టు మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాశ్ రెడ్డి ప్రతిపాదిస్తూ మున్సిపాలిటీ అధికారులకు, పాలకవర్గానికి తెలియజేసిన నేపథ్యంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ కమిషనర్ టీకే శ్రీదేవిని ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పురపాలక కార్యాలయం సమీపంలో ఉన్న ఇతర రైతుల భూముల నుంచి బైపాస్ రోడ్డును పిన్నం చర్ల రోడ్డు వరకు నిర్మించాలని టీకే శ్రీదేవికి విన్నవించారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ కమిషనర్ స్పందించి బైపాస్ రోడ్డు వెళ్లే మార్గాన్ని పరిశీలించారు. అనంతరం దేశాయి ప్రకాశ్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ నత్తనడకన నడుస్తుందని విచారం వ్యక్తం చేశారు. పట్టణాలలో కొత్తగా వెంచర్లలో ఎల్ ఆర్ ఎస్ ల మున్సిపాలిటీల్లో రిజిస్ట్రేషన్ల ద్వారా ఫీజులను కట్టుకోవాలని ఆదేశించిన ఇప్పటివరకు భూ యజమానులు కట్టకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్‌లో



మిగతా 2లో

# గ్రామీణ రోడ్లు మెరుగుపడాలి

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ
- బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**వంగూరు మేజర్ న్యూస్:** గ్రామీ ణ రోడ్లు మెరుగుపడాలని అచ్చం పేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన శనివారం మండలంలోని సర్వారెడ్డిపల్లి గేటు కోనేటి పూర్ తాండ గేటు వద్ద కేంద్రం నుండి మంజూరైన35 కోట్ల నిధులతో 21 కిలో మీటర్లు సర్వారెడ్డిపల్లి గేటు నుండి వంగూరు కొండారెడ్డిపల్లి తిమ్మరాశిపల్లి గేటు వరకు బీటీ డబల్ రోడ్డు 8 కోట్ల నిధులతో నర్సంపల్లి నుండి కోనేటిపూర్ కోనేటిపూరు తండా వరకు సర్వారెడ్డిపల్లి తండా గేటు నుండి వంగూరు వరకు ఎనిమిది కిలోమీటర్లు చేపట్టే బీటీ రోడ్డు పనులకు రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కెవిఎన్‌రెడ్డి సంబంధిత ఆర్‌అండ్‌బి అధికారులు కాంట్రాక్టర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ రోడ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించనున్నట్లు ఆయన తెలిపారు. రోడ్లు బాగుపడితే రవాణాతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని అన్నారు. కావలసిన అభివృద్ధి పనులపై దృష్టి సారించనున్నట్లు ఆయన తెలిపారు. ఆర్ అండ్‌బిశాఖడిఈ నాగలక్ష్మి ఏ ఈ లక్ష్మీపతి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండిత్ రావు పాండురంగారెడ్డి రమేష్ గౌడు కడారి మల్లయ్య క్యామ మల్లయ్య వెంకట్ గౌడ్ బలరాం రాజేందర్ రెడ్డి శశి పాల్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి తిరుమలేష్ జంగయ్య బొజ్జ కృష్ణారెడ్డి వేమారెడ్డి శ్రీనివాసులు జనార్దన్ గఫూర్ అంతయ్య పాండు గెల్వయ్య గౌడ్ శివ శంకర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పది

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పదిమని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్‌ని క్యాంపు కార్యాలయంలో కలిసి విద్యా నిధికి ?4,95,211/- చెక్కులను విద్యానిధి దాతలతో కలిసి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ నాకు రాజకీయ బిక్ష పెట్టి ఎమ్మెల్యేగా గెలిపించుకుందని అందుకు ఈ మహబూబ్ నగర్ రుణం తీర్చుకొనేందుకు , విద్యా నిధికి తన నెలజీతం నుంచి ఒకలక్ష రూపాయల చెక్కును కలెక్టర్ గారికి అందజేయడం జరిగిందన్నారు. మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయుటకు మాతో కలిసి వస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ఆయన చెప్పారు. ఎందరినో ఆదరించిన ఈ మహబూబ్ నగర్ కు సేవ చేసుకునే అవకాశం ఇప్పుడు వచ్చిందని, ఎందరినో ఈ నేల ఆదరించి అక్కున చేర్చుకుందని, ఇక్కడ వచ్చి ఉన్నత స్థితికి చేరుకున్న వ్యాపార వేత్తలు, డాక్టర్లు , ఇంజనీర్లు, ఏ రంగంలోనైనా అభివృద్ధి చెందిన వారు ఈ విద్యా నిధి కి చేయూత నిచ్చి పేద విద్యార్థులకు విద్యా దానం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మీరు విద్యా నిధి కి ఇచ్చే ప్రతి రూపాయి పేద పిల్లల విద్యకు, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఖర్చు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఒక యజ్ఞం లా చేపట్టితే ఈరోజు నాతోపాటు పది మంది కలిసి వచ్చారని, రేపు వందమంది , వేయి మంది కలిసి వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి పాఠశాలలో, కళాశాలలో

మిగతా 2లో

# కురుమూర్తి క్షేత్రంలో ఘనంగా గిరి ప్రదక్షిణ

## పాల్గొన్న ఎమ్మెల్యేలు జి మధుసూదన్ రెడ్డి, మెగా రెడ్డి

**చిన్నచింతకుంట: మేజర్ న్యూస్,** అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట జరిగి ఏడాది అవుతున్న సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ కురుమూర్తి స్వామి పుణ్యక్షేత్రంలో గిరి ప్రదక్షిణ ఘనంగా





నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి,లు హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. కురుమూర్తి స్వామి క్షేత్రంలో గిరిప్రదక్షిణ కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అని అన్నారు. గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. కాగా ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.



మిగతా 2లో

## అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

(మొదటిపేజీ తరువాయి)

పూర్తిగా వెనుకబడిపోయామని శ్రీదేవి వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో సిబ్బంది కొరతను తీరుస్తున్నామని తెలిపారు. ఇంటి పన్నులను వసూలు చేయడంలో రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా వెనుకబడిపోయామని అధికారులకు ప్రజలందరూ సహకరించాలని శ్రీదేవి కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరం ఉందని శ్రీదేవి కోరారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమీషనర్ నూరుల్ నజీబ్, రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి రామన్ గౌడు, చైర్ పర్సన్ వి. మంగమ్మ నాగభూషణం గౌడ్, వైస్ చైర్మన్ జీఎస్ గోపి, మాజీ జెడ్పిటిసి హెచ్.బి. రాజేందర్ సింగ్, కౌన్సిలర్ రాజ్ కుమార్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పట్టణ కార్యదర్శి కే రాజన్న, రెడ్ క్రాస్ సభ్యులు సయ్యద్ కలాంపాస, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాదానం గొప్పది

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న పూర్వ విద్యార్థుల ద్వారా కూడా ఎంతో కొంత ఈ విద్యా నిధి కి విరాళాలు ఇవ్వాలని ఆయన సూచించారు. ఈరోజు విద్యానిధికి విరాళాలు ఇచ్చిన దాతలు రిషి కళాశాల నుంచి రెండు లక్షల రూపాయలు, కౌన్సిలర్ చలువ గాలి శ్రీనివాస్ రాజు 50 వేలు, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ సుందరీకరణ కమిటీ అధ్యక్షులు పోల శ్రీనివాస్ 51 వేలు, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ 51, వేలు, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత 25 వేలు, తెలంగాణ ఉద్యమకారుడు దోమ పరమేశ్వర్ 11 వేల 111, రంగినేని మన్మోహన్ 2 వేల 100,, చందులాల్ 5వేలు విరాళం అందించారని వీరందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## కురుమూర్తి క్షేత్రంలో ఘనంగా గిరి ప్రదక్షణ

(మొదటిపేజీ తరువాయి)

గోవింద నామాలతో కురుమూర్తి స్వామి పరిసరాలు మార్మోగాయి. గిరి ప్రదక్షిణ చేపట్టిన భక్తులు వేలాదిమందిగా శ్రీ కురుమూర్తి స్వామి వారిని దర్శించుకుని సంతోషం వ్యక్తం చేశారు.భక్తులకు ఎట్లాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి జిల్లా అధ్యక్షుడు యాదిరెడ్డి, కార్యదర్శి లక్ష్మీనారాయణ,వి హెచ్ పి నాయకులు రాచాల జనార్ధన్, నరేందర్, చంద్రయ్య, హనుమంతు శివయ్య, అనమోని శ్రీనివాస్, సాధు పరిషత్ ప్రెసిడెంట్ శంకర్ స్వామీజీ, రఘువర్ధం ఆర్య, కొత్తకోట శివానంద స్వామీజీ, నాయకులు కొండా ప్రశాంత్ రెడ్డి, సిద్ధార్థ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి,దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, ఈవో మదనేశ్వర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు బజరంగ్దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పి బాలకిష్టయ్య గౌడ్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆటల పోటీలు

**పాలమూరు మేజర్ న్యూస్:** కామ్రేడ్ పి బాలకిష్టయ్య గౌడ్ ట్రస్టు ఆధ్వర్యంలో నేడు ఉదయం 9 గంటలకు జగ్జీవన్ రాం నగర్ కాలనీలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని ట్రస్ట్ సభ్యులు బొల్లె చంద్రకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కాలనీలో నివాసం ఉంటున్న విద్యార్థిని, విద్యార్థులు మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లలకు కబడ్డీ, కోకో, కుర్చీలు, గోలి చెంచ, పరుగు పందెం ఆటలతో పాటు , డ్యాన్సు ఉంటుందని, ఆటల్లో పాల్గొనే వారు ఉదయం తొమ్మిది గంటలకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఆటల పోటీలలో గెలిచిన వారికి పి. బాలకిష్టయ్య గౌడ్ ట్రస్ట్ చైర్మన్ ఆర్ రామ్ రెడ్డి, సభ్యులు రాందాస్, కిల్లె గోపాల్ ఏ. రాములు, కురుమూర్తి, రాజకుమార్ లచేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు.

## యువకులు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి

**- జనంపల్లి శశికళా రెడ్డి**





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** యువకులు క్రీడల పట్ల మక్కువ పెంచుకొని క్రీడల్లో రాణించాలని రంగారెడ్డిగూడ గ్రామ మాజీ సర్పంచ్, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తల్లి జనంపల్లి శశికళ రెడ్డి అన్నారు. శనివారం రాజాపూర్ మండలం కల్లేపల్లి గ్రామంలో కీర్తిశేషులు స్వర్గీయ ఇప్పలపల్లి జగన్నాథ్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు భరత్ కుమార్ రెడ్డి ఏర్పాటు చేసిన స్మారక క్రికెట్ మరియు వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో రాణించినప్పుడే ఆరోగ్యంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని అన్నారు. క్రీడలు ఏర్పాటు చేస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు భరత్ కుమార్ రెడ్డిని ఈ సందర్భంగా ఆమె అభినందించారు. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, క్రీడాకారులు ఉన్నారు.

# దేశ పటిష్టతకు క్రీడలు దోహదం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి







**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** దేశ పటిష్టతకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం రెండో రోజు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో కొనసాగుతున్న 68వ ఎస్ జి ఎఫ్ జాతీయ పోటీలకు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ముడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ క్రీడాకారులను పరిచయం చేసుకొని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారులు స్నేహభావలతో ఆడి విజేతలుగా నిలవాలని సూచించారు. అదేవిధంగా మహబూబ్ నగర్ అడిషనల్ ఎస్పీ రాములు, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, మహబూబ్ నగర్ ఒలంపిక్ సంఘం అధ్యక్షులు ఎన్.పి వెంకటేష్ లు హాజరై క్రీడాకారులను అభినందించారు . క్రీడాకారులు తన జట్ల గెలుపు కొరకు హోరాహోరీగా పోటీపడారు. తెలంగాణ బాల బాలికల జట్లు జమ్ము కాశ్మీర్, మధ్యప్రదేశ్ జట్లపై విజయం సాధిస్తూ ముందుకు సాగుతున్నారు.

***ఆటంకం లేకుండా ఫ్లడ్ లైట్ లలో మ్యాచులు...***



ఫ్లడ్ లైట్ల వెలుతురులో మ్యాచ్ల నిర్వ హణకు ఏర్పాట్లు చేశాం. పోటీ లకు వచ్చిన క్రీడాకారులు. ఇక్కడి ఏర్పాట్లను చూసి భేష్ అంటున్నారు. మ్యాచ్ పూర్తి కాగానే కాస్త విరామంతో ఇంకో మ్యాచ్లు మొదలయ్యేలా పర్యవేక్షిస్తున్నాం.

*- మహబూబ్ నగర్ స్కూల్ గేమ్స్ కార్యదర్శి డాక్టర్ శారద బాయి.*

***అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నాం...***



జాతీయస్థాయి పోటీలలో ఎలాంటి ఆటంకం లేకుండా క్రీడాకారులను సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను వ్యాయామ ఉపాధ్యాయులు అందరూ సహజరాలతో పర్యవేక్షిస్తున్నాము. క్రీడాకారులకు ఎలాంటి సమస్యలు మొత్తం దృష్టికి తేవాలని సూచిస్తున్నాము.

*- మహబూబ్ నగర్ హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్షుడు రజనీకాంత్ రెడ్డి*

***పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు...***



ప్రణాళికతో వ్యవహరిస్తూ టోర్నీ నిర్వహ ణకు ఏర్పాట్లు చేశాం. 37 రాష్ట్రాల నుంచి బాలికల జట్లు వచ్చినందున వసతి విషయంలోనూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నాం. మహబూబ్ నగర్ కీర్తిని ఇనుపడింపచేసేలా టోర్నీ నిర్వహణకు పక్కాడ్ బందీగా ఏర్పాటు చేశాం.

*-మహబూబ్ నగర్ హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి జియావుద్దీన్*

## ముగ్గులు భారత స్త్రీల హస్తకళకు ప్రతిబింబాలు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ముగ్గులు భారతీయ మహిళల హస్తకళా నైపుణ్యానికి ప్రతిబింబాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.సంక్రాంతి సంబరాలలో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జనమైత్రి క్రీడలలో భాగంగా జిల్లాలో మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీని ఎస్పీ కార్యాలయం క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. భారతీయుల సంస్కృతి సాంప్రదాయంలో ముగ్గులది ప్రధానమైన పాత్ర అని ఆయనవివరించారు. ఎలాంటి సాధనాలు ఉపయోగించకుండా మన మహిళలు మునివేళ్లతో వేసే ముగ్గులను ప్రపంచంలోని స్త్రీలంతా ఆశ్చర్యంగా చూస్తారని ఎస్పీ వివరించారు.అనాదిగా వస్తున్న ఈ కళలను ప్రోత్సహిస్తూ కాపాడుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఎస్పీ సతీమణి అపర్ణ కుటుంబ సభ్యులతోపాటు పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ఇతర ప్రాంతాలవారు ఉత్సాహంగా పాల్గొన్నారు.విజేతలకు ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పి సతీమణి అపర్ణ డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, మహిళ ఎస్సైలు, మహిళ, కానిస్టేబుల్, మరియు కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సంక్రాంతి రంగవల్లులు

### - బహుమతులు అందించిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి దంపతులు



**మక్తల్ మేజర్ న్యూస్** సంక్రాంతి పండుగ పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి లలిత దంపతుల ఆధ్వర్యంలో సంక్రాంతి రంగవల్లుల పోటీలను పట్టణంలోని సత్యసాయి ఆలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా ముగ్గుల పోటీలకు పెద్ద ఎత్తున మహిళలు హాజరయ్యారు. అనంతరం చూడ చక్కటి రంగవల్లులతో గొబ్బెమ్మలతో ముగ్గులు వేసి అలరించగా పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు బహుమతులను అందజేసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. మక్తల్ నియోజవర్గ ప్రజలందరూ సంక్రాంతి పండుగను సుఖ సంతోషాలతో జాగ్రత్తగా జరుపుకోవాలని సూచించారు. మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి పండుగకు అందరూ ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గవినోళ్ల రాధా లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, చంద్రకాంత్ గౌడ్, రాములు, గొల్లపల్లి నారాయణ, బోయ వెంకటేష్ , కట్ట వెంకటేష్, నూరుద్దీన్ ,ఫయాజ్, శంషుద్దీన్, వేణు గౌడ్, విజయ్ గౌడ్ ,వాకిటి భాస్కర్ , నీల గౌడ్, బహదూర్ ,బోయ నరసింహ మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి సొంతుళ్లకు రద్దీగా అడ్డాకుల టోల్ గేట్



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగ నేపథ్యంలో సొంత గ్రామాలకు వెళ్తున్న నగరవాసుల వాహనాలతో అడ్డాకులటోల్ గేట్ దగ్గర వాహనాల రద్దీ మొదలైంది. ఫాస్ట్ ట్రాక్ ఉన్నా ఎక్కువ వాహనాలు, కార్లు, హైదరాబాదు నుండి కర్నూలు కడప అనంతపురం ఇతర ప్రాంతాలకు వెళుతున్న వాహనాలు బారులు తీరుతున్నాయి. మరో రెండు రోజుల్లో వాహనాల రద్దీ ఇంకా పెరిగే అవకాశం ఉంది. టోల్గేట్ సిబ్బంది అన్ని గేట్లను ఓపెన్ చేయాలని వాహనదారులు కోరుచున్నారు. ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని కోరుచున్నారు.

సూర్య
www.suryaa.com



## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత




**మదనాపురం మేజర్‌న్యూస్:** మదనాపురం మండలం లో రోజు అనగా తేదీ 11.01 2025 నాడు గస్తి నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది మదనాపురం గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద తెల్లవారుజామున అందాజా 5:20 గంటల సమయంలో ఆత్మకూరు వైపు నుండి కొత్తకోట వైపుకు వెళ్ళుచున్న ఒక అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం ను తనిఖీ చేయగా అందులో 74 సంచులు (35 క్వింటాల్స్) కలవు. ఇట్టి బియ్యం రేషన్ బియ్యం లాగా ఉన్నాయి. వాహనాన్ని మరియు డ్రైవర్ను పీఎస్ కు తీసుకొని వచ్చి విచారించగా డ్రైవర్ తన పేరు మహేష్ సన్నాఫ్ వెంకటన్న దుప్పల్లి గ్రామం అని తెలియజేస్తూ ఇట్టి బియ్యంను మదనాపూర్ మండలం లోని వివిధ గ్రామా లలో గుర్తుతెలియని వ్యక్తుల వద్ద కేజీ ?10 చొప్పున కొనుగోలు అధిక ధరకు అమ్మడానికి షాద్నగర్ తీసుకొని వెళ్ళుచున్నానని చెప్పినాడు. వేణు డిప్యూటీ తాసిల్దార్ ఇన్ఫోర్స్మెంట్ జిల్లా సరఫరా శాఖ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయనైనది.

## వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మండల పరిధిలోని వెంకటాపూర్, వెంకటాపూర్ తండాలో శనివారం రామ్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ చైర్ పర్సన్ లయన్ డాక్టర్ వి, దామోదర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ వారి ఆధ్వర్యంలో లయన్స్ జిల్లా చైర్మన్ బండెల రామచంద్రా రెడ్డి సమకూర్చిన దుప్పట్లను క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి తో కలిసి పంపిణీ చేశారు, ఈ సందర్భంగా 120 మంది వృద్ధులకు, వికలాంగులకు దుప్పట్లను పంపిణీ చేశారు, అనంతరం డాక్టర్ వి.దామోదర్ రెడ్డి మాట్లాడుతూ చలి తీవ్రత పెరగడంతో చలిని తట్టుకోవడానికి ఈ దుప్పట్లను వృద్ధులకు, వికలాంగులకు అందజేసినట్లు తెలిపారు, వాతావరణాన్ని తట్టుకోగలిగినప్పుడే, సీజనల్ వ్యాధులు దరి చేరవని ఆయన అన్నారు, సొసైటీలో ప్రతి ఒక్కరూ దానగుణం అలవర్చుకోవాలన్నారు, దుప్పట్లను సమకూర్చిన జిల్లా చైర్మన్ బండెల రాంచంద్రా రెడ్డిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, కోశాధికారి గుజ్జరి నరసింహ, లయన్ జూలూరి రమేష్, లయన్ పసుల నరసింహారెడ్డి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## యువతపైనే దేశ భవిష్యత్తు

### - వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు



**చారకొండ మేజర్ న్యూస్ :** యువతపైనే దేశ భవిష్యత్తు ఉందని వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు అన్నారు. మండలం జూపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదిన పండుగను పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ పోటీలను శనివారం వెల్దండ మండల సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. క్రీడా పోటీలను స్నేహపూర్వకంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముస్తఫా ముజ్జుబాయ్, డిసిసి ప్రధాన కార్యదర్శి పాలాది బాలరాజ్ నాయకులు బీఆర్ఎస్ జిల్లా నాయకులు రంగినేని కమలాకర్ రావు, రాములు యాదవ్. మాజీ సర్పంచ్ జగపతి., జంగయ్య యాదవ్, సిరాజ్, మల్లికార్జున్ నిర్వాహకులు ప్రశాంత్ తిరుపతి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జిగా నాగరాజు ఎన్నిక



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జిగా ధ్యారా పోగు నాగరాజును శనివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సోషల్ మీడియా వారియర్స్ కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంధ్యా తిరుపతయ్య యాదవ్ వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ మందారం అబ్దుల్ హలీం మాజీ వైస్ ఎంపీపీ శేఖర్ వర్ధమాన్ రవి రాజేష్ గిరి శివ క్రాంతి గౌతమ్ రాజు నారాయణ తదితరులున్నారు

# వర్గీకరణ ఉద్యమాన్ని నీరుగారుస్తున్న మందకృష్ణ మాదిగ

### - ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి



**పాలమూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు పరుస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటన చేయగా మందకృష్ణ మాదిగ మాత్రం వర్గీకరణ ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. శనివారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్గీకరణ కాకూడదనే మాలలతో వర్గీకరణ వ్యతిరేక ఉద్యమం చేపిస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయడం చేయడం మందకృష్ణ మాదిగ కు, బిజెపి కి ఇష్టం లేదని తెలుస్తుందని విమర్శించారు. బిజెపి డైరెక్షన్లో మందకృష్ణ మాదిగ పనిచేస్తూ మాదిగ సమాజాన్ని మనువాద భావజాలంతో పాడు చేస్తున్నారని ఆరోపించారు. దశలవారీగా వర్గీకరణ ప్రక్రియ మొదలుపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై లక్ష డప్పులు, వెయ్యి గొంతుకల కార్యక్రమం ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. కృష్ణ మాదిగకు మాదిగలపై చిత్తశుద్ధి ఉంటే నరేంద్ర మోడీని ఒప్పించి పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టించాలని డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగలపై కపట ప్రేమ కురిపించడం సిగ్గుచేటన్నారు. వర్గీకరణ చేయని బిజెపి పాలిత రాష్ట్రాలలో మందకృష్ణ మాదిగ ఒక్క స్టేట్మెంట్ ఇవ్వక పోవడం అందుకు నిదర్శనం అన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంపై చర్చించేందుకు ఫిబ్రవరి 2న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో చేపట్టిన మాదిగ విద్యార్థి యువగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహబూబ్నగర్ జిల్లా నుండి వేలాదిగా మాదిగలు దారిలు రావాలని అన్నారు. మాదిగ జేఏసీ అధ్యక్షులు బొర్ర సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహా రావు,రాష్ట్ర అధ్యక్షులు సింగిరెడ్డి పరమేశ్వర్ మాదిగ మాదిగ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్ల యదన్న, రాష్ట్రఉపాధ్యక్షులు గోపాలకృష్ణ,రాష్ట్ర కార్యదర్శి దండు దేవన్న, బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మహనీయులశోభయాత్ర ఉమ్మడి జిల్లాఅధ్యక్షులు పాతురురమేష్, కృష్ణ, అరుణ్ , రవి,నర్సిములు, మల్లేష్ రంగస్వామి పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పరిశుద్ధ కార్మికులకు జీతాలు జీతాలు చెల్లించాలని వినతి



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య మహిళ కార్మికులకు జీతాలు చెల్లించాలని శనివారం ప్రభుత్వ ఆస్పత్రి ముందు సిఐటి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా సిఐటి జిల్లా కార్యదర్శి ఎస్. మల్లేష్ మాట్లాడుతూ పారిశుద్ధ మహిళా కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, పండుగకు కార్మికులు పస్తులు ఉండే పరిస్థితి వచ్చిందన్నారు. అదేవిధంగా మూడు సంవత్సరాలుగా విధుల్లో చేరిన నాటి నుండి పీఎఫ్ నిధులను అకౌంట్లో జమ చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సంక్రాంతి పండుగ వస్తున్న కనీసం వేతనాలు ఇవ్వకపోవడంతో ఎలా జరుపుకోవాలని కార్మికులు కాంట్రాక్టర్, ప్రభుత్వంపై ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జీతాలు చెల్లించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. వేతనాలు చెల్లించకపోతే 13.నుండి సమ్మెలోకి చేపడతామని హెచ్చరించారు. ఆసుపత్రి హెడ్ నర్సుకు సమ్మె పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు రాములు, సయ్యద్, కార్మికులు కాశమ్మ, చెన్నమ్మ, పద్మ, గాయత్రి, సంధ్య, తిరుపతమ్మ, జయమ్మ,రేణుక ,చిట్టెమ్మ ,తదితరులు ఉన్నారు.

# వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం

### - మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షులు ఇ%శీ%జమూరి భాస్కర్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ తోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ కల్వకుర్తి డివిజన్ అధ్యక్షులు ఇ%శీ%జమూరి భాస్కర్, గోపాల్ రావు, ప్రధాన కార్యదర్శి పాలది రామేశ్వరయ్య లు పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి డివిజన్ పరిధిలోని మాదిగ ఉద్యోగులు మేధావులు హైద్రాబాద్ లో జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ అమలుకు జరుగుతున్న మేధావుల సదస్సుకు భారీగా తరలి వెళ్ళారు. మాదిగ ఉద్యోగులకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ,వీరస్వామి మాదిగ, సీనియర్ పాత్రికేయులు దుబ్బ నాగేష్ సంఘీభావంగా ప్రకటించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం కు నివాళులు అర్పించి మేధావుల సదస్సుకు బయలు దేరారు. మాన్యులు మంద కృష్ణ మాదిగ మూడు దశ సుదీర్ఘ పోరాటం వల్లే సుప్రీం కోర్టు లో వర్గీకరణ తీర్పు వచ్చిందని ఆయన పేర్కొన్నారు.మాలలు వర్గీకరణను వ్యతిరేకిస్తూ సుప్రీం కోర్టు తీర్పును అపహాస్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడితే బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత్ రాజ్యాంగాన్ని ఆపహస్యం చేయడమేనని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ ఎంతటి ఉద్యామానికైన సిద్ధమని హెచ్చరించారు. కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ నాయకులు నారాయణ, రామస్వామి, యాదగిరి,కొప్పు వెంకటయ్య ,జగన్, పర్వారాములు, జంగయ్య, కృష్ణయ్య, అంజి, తదితరులు ఉన్నారు.

## మావోయిస్టు లేక ముమ్మాటికి అవాస్తవం -మిడ్జిల్ మండల కాంగ్రెస్ నాయకులు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పై భారతీయ కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు ) పేరిట నిన్న లేక విడుదల చేసినందున శనివారం మిడ్జిల్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ప్రజల మనిషిగా ఉంటూ, పేదల కష్టసుఖాలు తెలిసిన మా నాయకుడు అనిరుధ్‌రెడ్డి పై ఈ విధంగా కుట్రపూరిత మైన కార్యక్రమాలు చేయడం సమంజసం కాదని అన్నారు. ఈ మావోయిస్టు లేక ముమ్మాటికి అవాస్తవం. దీనికి బిఆర్ఎస్ నాయకులే ముఖ్య కారణం. జడ్చర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక ఇలాంటి దురాలోచనలు చేసి ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం మా నాయకుడు. ఎమ్మెల్యేగా ఎన్నికైన మొదటి సంవత్సరంలోని జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. మా ఎమ్మెల్యే ని ఎదుర్కొనే శక్తి లేక ఇలాంటి దురాలోచనలు చేస్తూ మా నాయకుడిని బెదిరించాలని చూస్తున్నారు. ఇలాంటి బెదిరింపులకు భయపడే నైజం కాదు మా నాయకుడు అని అన్నారు. బిఆర్ఎస్ నాయకుల్లారా ఖబర్దార్.ఈ తప్పుడు లేక విడుదల చేసిన వారి గురించి పోలీస్ అధికారులు విచారిస్తున్నారని తెలిపారు.మా నాయకుడి పై ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్య లు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అలంపూరు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అయోధ్యలో శ్రీ రామ మందిరం ప్రాణ ప్రతిష్ట జరిగి ఏడాది పూర్తి అయిన సందర్భంగా అలంపూరు పట్టణంలోని అక్బర్ పేట కాలనీలో ఆంజనేయస్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అలంపూర్ ప్రముఖ దుబ్బ వెంకటేశ్వర్లు ,కమిటీ సభ్యులు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా గోదాదేవి రంగనాథస్వామి కళ్యాణోత్సవం



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శనివారం గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ రీతిలో వైభవంగా నిర్వహించారు. గోదాదేవి రంగనాథస్వామి కళ్యాణోత్సవ మహోత్సవం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో దేవాలయ ప్రాంగణమంతా భక్తుల సందడితో కిటకిటలాడింది. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో వేదికను ఏర్పాటుచేసి గోదాదేవి రంగనాథస్వామి ఉత్సవ మూర్తులను ఉంచి కళ్యాణాన్ని భక్తుల సమక్షంలో వేద పండితులు రామాచార్యులు, లక్ష్మణాచార్యులు, సుదర్శన చార్యుల మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు సామూహికంగా కుంకుమార్చన నిర్వహించి ఒడిబియ్యాన్ని సమర్పించారు. కళ్యాణంను ప్రతి ఒక్కరూ కనులారా తిలకించేందుకు నిర్వాహకులు తగిన ఏర్పాటు చేశారు. దాతల సహకారంతో సామూహిక భోజనాలు చేశారు. రామాలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస పూజలు ఈనెల 15 వరకు కొనసాగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు దారూరి రామాచార్యులు తెలిపారు.

## మీడియా మిత్రులతో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడిన జిల్లా ఎస్పీ



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో జిల్లా ఎస్పీ సమక్షంలో పోలీస్ మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల తో ఫ్రెండ్లీ మ్యాచ్ నిర్వహించారు. ఈ మ్యాచ్లో జిల్లా పోలీస్ టీం విజేతగా నిలిచారు. ఈ మ్యాచ్ లో పోలీస్ టీం కెప్టెన్ గా ఉన్న జిల్లా ఎస్పీ 69 పరుగులతో అద్భుతమైన బ్యాటింగ్ చేసి టీం ని గెలిపించారు. జిల్లా ఎస్పీ మ్యాన్ ఆఫ్‌దిమ్యాచ్ అందుకున్నారు ప్రైజ్ ని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాపెద్దలు పోలీస్ టీంకి అందజేశారు. పోలీస్ మరియు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు మునుముందు ఇంకా మ్యాచులు ఆడాలని అలాగే రెవెన్యూ డిపార్ట్మెంట్ తో ఇకముందు క్రికెట్ ఫ్రెండ్లీ మ్యాచ్ ని కండక్ట్ చేస్తామని తెలిపారు , పోలీసు మిత్రులతో పాటు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మిత్రులు మంచిగా ఆడి అందరినీ ఆనందపరిచారనిత అన్నారు.

## రామ్‌రెడ్డిపల్లిలో క్షేత్ర ప్రదర్శన



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామంలో శనివారం రైతులు క్షేత్ర ప్రదర్శన ద్వారా మిర్చి సాగును పరిశీలించారు. రైతు అతినారపు లక్ష్మణ్ పంట పొలంలో రెండు ఎకరాలు సాగుచేసిన నన్ హేమ్స్ కంపెనీ కి చెందిన ఆర్మర్ రకం మిర్చి పంటను రెండు ఎకరాలలో సాగు చేపట్టగా మంచి దిగుబడి వస్తుంది, కంపెనీ ప్రతినిధి ముజీబ్ భాష, ఫీల్డ్ అధికారి శ్రీశైలం ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన దాదాపు 60 మంది రైతులతోనిర్వహించారు. రైతు సాగుచేసిన మిర్చిలో మొదటిసారిగా ఎకరాకు 8 క్వింటల చొప్పున దిగుబడి వచ్చింది, ఇంకా మూడు సార్లు పంట దిగుబడి రానున్నట్లు రైతు పేర్కొన్నారు, గతంలో వేరే రకాలు మిర్చి పంట సాగు చేశానని, ఈ విధంగా ఎప్పుడు దిగుబడి రాలేదని రైతు అభిప్రాయపడ్డారు, కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ ఆర్మర్ రకం మిర్చి విత్తనం కొత్తగా రూపొందించినట్లు చెప్పారు, ఎకరాకు కనీసం 30 క్వింటాలు చొప్పున పంట దిగుబడి వస్తుందని తెలిపారు, ఈ రకం మిర్చి సాగును చేపట్టి రైతులు అధిక దిగులు సాధించి అభివృద్ధి చెందవచ్చు అని సూచించారు, మిర్చి దిగుబడులు మంచి షైనింగ్ , కారం కలిగి మార్కెట్లో ధర సైతం ఎక్కువగా ఉంటుందని చెప్పారు, క్షేత్ర ప్రదర్శనలో రైతులు వేముల వెంకటయ్య, బొందయ్య, శ్రీనివాసులు, ధర్మయ్య, రామకృష్ణ, చింత వెంకటయ్య, నారయ్య తదితర రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్షర పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు



**ఐజ మేజర్ న్యూస్ :** పాఠశాలలకు సంక్రాంతి పర్వదిన సందర్భంగా ప్రభుత్వం సెలవులు ప్రకటించిన విషయం తెలిసినదే అయితే శుక్రవారం అయిజ మున్సిపాలిటీ పరిధిలోనీ అక్షర పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు పాఠశాల ప్రిన్సిపల్ యు.మహేందర్ ఆధ్వర్యంలో జరిగినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. విద్యార్థులు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను తెలియజేసే విధంగా ముగ్గులు, వివిధ కలాకృతులను తీర్చిదిద్దారు. అనంతరం పాఠశాలల్లో భోగి మంటలు వేసి, హరిదాసు కీర్తనలతో సంక్రాంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయులకు ముందస్తు భోగి,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండగను విద్యార్థులు సంతోషంగా జరుపుకోవాలని కోరారు,సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు వివరిస్తూ శంకరసురుడు అనే రాక్షసుడిని మహావిష్ణువు సాధించిన విజయం వంటి పురాణ కథలతో కూడా ఈ పండుగ ముడిపడి ఉంది అని తెలిపారు. మకర సంక్రాంతి యొక్క ప్రాముఖ్యత దాని ఖగోళ మరియు పౌరాణిక అంశాలకు మించి విస్తరించింది. ఇది చీకటిపై కాంతి విజయాన్ని, చెడుపై మంచిని మరియు నిరాశపై ఆశను సూచిస్తుంది. పండుగ పునరుద్ధరణ, కృతజ్ఞత మరియు జీవిత ఔదార్యాల వేడుకల సమయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల భోధన ఉపాధ్యాయులు, బోధనేతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం



**శ్రీరంగాపురం మేజర్ న్యూస్** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ నందు శనివారం సాహితీ కళావేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలో 36 మంది మహిళలు మరియు చిన్న వయసు గల ఆడపిల్లలు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి శివమ్మ ( వనపర్తి) 5000/-. రెండవ బహుమతి సునీత (పెబ్బేరు) 3000/-, మూడవ బహుమతి ఉషారాణి (శ్రీరంగాపూర్) 2000/- రూపాయలు గెలుపొందడం జరిగింది. వీరికి సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో శంకర్ గౌడ్ మరియు సఖి సెంటర్ నిర్వాహకులు శ్రీ లక్ష్మి బహుమతుల ప్రధానం చేసి శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో శంకర్ గౌడ్ మాట్లాడుతూ దాదాపు కొన్ని వేల సంవత్సరాల నుండి ముగ్గులు వేసే సంప్రదాయం మన దేశంలో ఉందని, ఇప్పటికీ తమ ఇళ్ళ ముందు పేడతో కల్లాపి చల్లి మహిళలు రంగురంగుల ముగ్గులు వేసి తమ ఇంటి లోగిల్లను ఎంతో అందంగా తీర్చిదిద్దుకుంటారని మన సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా చూడడం మన అందరి బాధ్యత అని వారు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాహితీ కళావేదిక ప్రతినిధులు జనజ్వాల, బైరోజు చంద్రశేఖర్, జస్వంత్ రెడ్డి, మరియు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి రాములు యాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు పలుస రాజా గౌడ్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, తాటిపాముల వెంకటయ్య నాయుడు,తెరాస ఉద్యమ నాయకులు జే పర్వతాలు, కాంగ్రెస్ నాయకులు చిన్న గోవిందు, సీనియర్ రిపోర్టర్ రవీందర్ గౌడ్, మరియు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి వేడుకలు




**అలంపూర్ మేజర్ న్యూస్ :** ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ ( సి బి ఎస్ ఈ) నందు ఉపాధ్యాయ బృందంతో ముందస్తు సంక్రాంతి సంబరాలు సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి మధులిక రెడ్డి మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణము మకర సంక్రమణము నుండి ఉత్తరాయన పుణ్యకాలము ప్రారంభమవుతుంది అని ఆ తర్వాత కుంభ , మీనా , మేష , వృషభ , మితున రాష్ట్రాల్లో కొనసాగినంత కాలం ఉత్తరాయణం శారీరక పరిశ్రమకు పూజకు సాధనలకు కృషికి అనువైన అవశ్యకత ఉన్న కాలము ఉత్తరాయణం కర్కటక రాశిలోకి సూర్యుడు ప్రవేశించిన దగ్గర నుండి మొదలై ఆ తర్వాత సింహ , కన్యతుల , వృక్షక , ధనురాశుల్లో కొనసాగినంత కాలము దక్షిణాయ నమః మానసికమైన అర్చనకు ధాన్యానికి యోగానికి దీక్షలకు బ్రహ్మచారానికి నియమిస్తులకు అనువైన ఆవశ్యకత ఉన్న కాలము దక్షిణాయును అని సంవత్సర కాలంలో ఆరు నెలల దక్షిణాయనము దేవతలకు ఒక రాత్రి ఆరు నెలల ఉత్తరాయణం దేవతలకు ఒక పగలు కనుక దేవతలు మేలుకునే కాలము ఉత్తరాయన పుణ్యకాలము కనుకనే ఉత్తరాయణం వరకు ఎదురుచూసి ఉత్తరాన ప్రవేశించిన తర్వాత తనువు చాలించాడు మహానుభావుడైన భీష్ముడు అని అన్నారు. అదేవిధంగా సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీ ఉపాధ్యాయులకు నిర్వహించారు ఎక్కడ పర్యావరణానికి సంబంధించిన నీరు వృధా చేయకూడదు సమయాన్ని వృధా చేయకూడదు అందరం కలిసికట్టుగా ఉండాలి పర్యావరణాన్ని చూడచక్కగా కాపాడుకోవాలి అని చూడ చక్కని ముగ్గు చాలా మురుపంగా వేశారని తెలిపారు. పర్యావరణంలో కాలుష్యం నివారించడం కోసం పరిరక్షణ పెంపొందించే విధంగా వేసినటువంటి ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి , డైరెక్టర్ శ్రీ వీర శ్రీనివాస్ రెడ్డి , కరస్పాండెంట్ మధులిక రెడ్డి , ప్రిన్సిపాల్ నందిని కేని సంధ్య శ్రీనివాస రెడ్డి , అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## వనపర్తి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో ఆగని వసూళ్ల పర్వం

- సమస్య సూపరిండెంట్ దృష్టికి తీసుకెళ్లిన వనపర్తి నియోజకవర్గ క%శీ%టెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్
- రిటన్‌గా కంప్లేట్ ఇవ్వండి అంటున్న సూపరిడెంట్
- ఆరోగ్య శ్రీ వంటి అంశాలు కాన్ఫిడెన్షియల్ ఎవరి పడితే వారికి చెప్పం అంటున్న సూపరిడెంట్



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్** శనివారం రోజు వనపర్తి పట్టణ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నీ సందర్శించిన వనపర్తి నియోజక వర్గ క%శీ%టెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ వనపర్తి ప్రభుత్వ హాస్పిటల్లో సంబంధిత సిబ్బంది డబ్బులు వసూలు చెయ్యడం గమనించారు.సమస్య పై సూపరి%శీ%డెంట్ దృష్టితీసుకెళ్తే రిటన్ కంప్లేట్ ఇవ్వండి అంటున్న సూపరి%శీ%డెంట్ ఆరోగ్య శ్రీ అమలు పై అడితే కాన్ఫిడెంషియల్ అందరి కి చెప్పం అంటున్నా సూపరి%శీ%డెంట్ ఈ సందర్భంగా ఆరోగ్య శ్రీ వార్డులను వారు సందర్శి%శీ%చి ఆరోగ్య శ్రీ పథకం సేవలను పేషంట్స్ మరియు కేర్ టెక్కర్స్ నీ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య శ్రీ పూర్తీ బకాయిలు ప్రభుత్వం చెల్లించాలి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేద ప్రజలకూ లబ్దిచేకూర్చే విధంగా ఆరోగ్య శ్రీ పథకాన్ని పటిష్ఠం చెయ్యాలని కోరారు. ఆరోగ్య శ్రీ పథకం అమలు పై హాస్పిటల్ సుపరిండెంట్ వైఖరి పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాధనంతో ఒక పథకానికి కొన్ని వేల కోట్ల రూపాయాలు ఖర్చు చేస్తున్నపుడు అమలు వాటి నిర్వహణ అడుగుతే హాస్పిటల్ సుపరి%శీ%డెంట్ కాన్ఫిడెన్షియల్ అనడ%శీ% లో అంతరార్ధ%శీ% ఏమిటని తెలిపారు .ఉన్నత అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టిసాగిస్తున్నమని మాటలు ప్రకటన లకు మాత్రమే వర్ధిస్తున్నాయని అర్థం అవుతుంద తెలిపారు

## స్పందించే గుణం గొప్పది




**ఆలంపూర్ మేజర్ న్యూస్:** 393 మంది విద్యార్థినిలు విద్యను అభ్యసిస్తున్న వడ్డేపల్లి కస్తూర్బా విద్యాలయంలో నీటిని నిల్వను చేసే నీళ్ళ ట్యాంక్ యొక్క అవసరం ఉన్నదని తెలుసుకున్న శాంతినగర్ సేవా సమితి సభ్యుడు షేక్ అస్లాం షరీఫ్, 1000 లీటర్ ల నీటిని నిల్వ చేసే సామర్థ్యం ఉన్న నీళ్ళ ట్యాంక్ ను శనివారం రోజు వితరణ చేశారు. ఈ సందర్భంగా కస్తూర్బా విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ పద్మ మాట్లాడుతు, స్పందించే గుణం ప్రతి ఒక్కరిలో ఉండదని, సమాజంలో ఇలాంటి వారు చాలా అరుదుగా ఉంటారని, ప్రస్తుతం నీళ్ళ ట్యాంక్ అవసరం ఎక్కువ గా ఉన్నదని, అది గుర్తించి అస్లాం నీళ్ల ట్యాంక్ ను మా విద్యాలయం కు ఇవ్వడం మాకు సంతోషము అని, ఈ సందర్భంగా తనకు కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలుపుతున్నామన్నారు .దాతలు విద్యాలయం కు మరిన్ని మౌళిక వసతుల రూపకల్పన ముందుకు రావాలని ఆమె విజ్ఞపతి చేశారు. ఈ కార్యక్రమం లో సేవా సమితి సభ్యుడు దాసువరం నాగరాజు, కస్తూర్బా విద్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## యువకులు అన్ని రంగాల్లో రాణించాలి

### - జికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



**దేవరకద్ర మేజర్ న్యూస్:** యువకులు అన్ని రంగాల్లో రాణించాలి అని జీకేఆర్ ఫౌండేషన్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొనరాజశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని చిన్న రాజమూర్ గ్రామంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు .జీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడి పోటీలను. ట్రాస్ ఎగరవేసీ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ. యువకులు విద్యతోపాటు క్రీడల్లో అన్ని రంగాల్లో రాణించాలని క్రీడల్లో గెలుపొందిన వారు ఓడిపోయిన వారు ఎవరు కూడా బాధపడొద్దని గెలుపోటములు సహజమని. గెలుపొందిన వారికి మొదటి. బహుమతి రెండవ బహుమతి ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు.

## ప్రార్థన మందిరాలలో నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి : ఎస్సై. బి. సురేష్



**అమరచింత, మేజర్ న్యూస్:** హిందూ దేవాలయాలలో, ప్రార్థన మందిరాలలో ఈ మధ్యకాలంలో జరుగుతున్న దొంగతనాలు విగ్రహాల ధ్వంసాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రార్థన మందిరాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ శాఖ సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని అమరచింత ఎస్సై బి. సురేష్ తెలిపారు. శనివారం అమరచింత పోలీస్ స్టేషన్ లో ఆయా గ్రామాల దేవాలయాల, మసీదు, చర్చిల సంబంధించిన నిర్వాహకులతో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఎస్ఐ. సురేష్ మాట్లాడుతూ ప్రార్థన మందిరాలలో వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతి ప్రార్థన మందిరాల ప్రధాన ద్వారం దగ్గర యూనివర్సల్ ఇన్విజబుల్ లాక్ సిస్టాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ప్రత్యేకంగా తయారైన ఈ తాళం వల్ల దొంగలకు ఏమాత్రం డోర్లు తెరవడానికి అవకాశం ఉండదని ఆయన ప్రయోగాత్మకంగా చూపించారు. పోలీస్ శాఖ సూచనలను సలహాలను పాటిస్తూ ప్రార్థన మందిరాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై జమీరుద్దీన్, పోలీస్ సిబ్బంది ఆయా గ్రామాల ప్రార్థన మందిరాల పూజారులు, మౌలానాలు, పాస్టర్లు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సరస్వతీ విద్యాపీఠం విభాగ్ స్థాయి క్రీడా పోటీలు

- క్రీడా జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి
- శిశుమందిరాలు భావి భారత పౌరుల నిర్మాణ కేంద్రాలు
- శిశుమందిర్ పూర్వవిద్యార్థినని చెప్పుకోవడానికి ఎంతో గర్విస్తాను - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి







**మక్తల్ మేజర్ న్యూస్** శ్రీసరస్వతి విద్యాపీఠం పాలమూరు విభాగం పోటీలు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రిటైర్డ్ పీఈటీ గోపాలం పర్యవేక్షణలో క్రీడలు ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు సాగే క్రీడా పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరయ్యారు. పూజా కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అఖండ జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించగా పాఠశాల భవన నిర్మాణ అధ్యక్షులు కొండయ్య విద్యాపీఠం ధ్వజారోహణం చేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థి శారీరకంగా మానసికంగా అన్ని విధాలుగా ఎదగడంతో పాటు నాయకత్వ లక్షణాలు సమయపాలనను నేర్చుకుంటారని తెలియజేశారు. శ్రీ సరస్వతీ శిశు మందిరాలు కేవలం పాఠశాలలుగా కాకుండా సమాజాన్ని తీర్చిదిద్దే గొప్ప సామాజిక కేంద్రాలుగా పనిచేస్తాయని కొనియాడారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థినని చెప్పుకోవడానికి ఎంతో గర్వపడతానని అన్ని రంగాలలో భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలపడానికి అనునిత్యం కృషి చేస్తున్నాయని తెలియచేశారు. సరస్వతీ శిశుమందిరాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని అలాంటి పాఠశాలలను ప్రోత్సహించాలని అన్నారు. విభాగ్ కార్యదర్శి కుంటి ఎల్లప్ప మాట్లాడుతూ శిశుమందిరాలు ప్రారంభించిన నాటి నుండి నేటివరకు కోటి మందిపైగా శిశు మందిరాల పూర్వ విద్యార్థులు సమాజంలోని వివిధ రంగాలలో పని చేస్తూ దేశాభివృద్ధి కోసం సమాజ ఉన్నతి కోసం పనిచేస్తున్నారని తెలిపారు. క్రీడలలో ప్రతి ఒక్కరు ఉత్సాహంగా పాల్గొనాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల కమిటీ సభ్యులు ఎమ్మెల్యే శ్రీహరిని జ్ఞాపిక శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, దేవరింటి నర్సింహారెడ్డి, ఎస్ ఐ చారి, మార్కెట్ డైరెక్టర్ పసుల రంజిత్ రెడ్డి, విద్వత్ సమితి లక్ష్మయ్య గౌడ్, శైక్షణిఖ్ ప్రముఖ్ కృష్ణ మోహన్, అధ్యక్షులు రఘుప్రసన్న భట్, మనసాని వెంకటేష్, కావలి వెంకటేష్, తపన్ రవీందర్, పూర్వ విద్యార్థులు శ్రీను, నాగరాజు గౌడ్, నర్సింహా, రాం మాధవ్, రాజు గౌడ్, ఆచార్యులు మాతాజీలు విద్యార్థులు తల్లిదండ్రులు పిఈటిలు పాల్గొన్నారు

## ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ అందజేయాలి



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలో పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బి.గోపాలం అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బి. గోపాలం మాట్లాడుతూ... 2024 సంవత్సరంలో దాదాపు 8 వేల మంది ఉద్యోగులు పదవి విరమణ పొందారని తెలిపారు. వారికి ఇవ్వాల్సిన బెనిఫిట్స్ 4వేల కోట్లు పెండింగ్లో ఉన్నాయని, రిటైర్మెంట్ తర్వాత వారికి రావలసిన గ్రాట్యుటీ, జిపిఎఫ్, జిఎల్ఐ, సి పి యు, సరెండర్ లీవ్స్, మొదలగు వాటిని ప్రభుత్వము చెల్లించ కుండా అనేక ఇబ్బందులకు చేస్తుందన్నారు. ప్రభుత్వము వెంటనే విశ్రాంత ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ అందజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే నగదు రహిత ఆరోగ్య సేవలను అందించాలని, నూతన పిఆర్సి ని ప్రకటించాలని, విశ్రాంత ఉద్యోగులకు రావలసిన డిఏలను వెంటనే నగదు రూపంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మక్తల్ విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణం కొరకు 400 గజాలు స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి విజ్ఞప్తి చేశారు. అనంతరం పెన్షనర్స్ సంఘం క్యాలెండర్ ను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి. భాస్కర్, సూర్యప్రకాష్, సిద్ధి లింగయ్య, బి. సంజన, కృష్ణయ్య, సుజాత, విద్యావతి, నర్సమ్మ, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, సయ్యద్ మౌలాలి, జనార్ధన్, సురేందర్, నర్సయ్య, తిప్పారెడ్డి, రాములు, కిష్టయ్య గౌడ్, జగదీష్, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్నేహ ఆసుపత్రి ఆధ్వర్యంలో పెరపళ్ళలో క్రీడ పోటీలు ప్రారంభం

### - డాక్టర్ మధన్ మోహన్ రెడ్డి





**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్** : క్రీడలు శారీరక ధ్రుడత్వాన్ని పెంచి ఆరోగ్యకరమైన జీవితాన్ని అందిస్తాయని డాక్టర్. మదన్ మోహన్ రెడ్డి అన్నారు, శనివారం సొంత గ్రామమైన పెరపళ్ళ లో టాస్ వేసి క్రీడ పోటీలను ప్రారంభించారు అనంతరం క్రికెట్ క్రీడాకారులకు స్నేహ హాస్పిటల్ సౌజన్యంతో జెర్సీలను అందజేశారు మూడు రోజుల ప్రీమియం లీగ్ పోటీలు జరుగుతాయన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యపానం, ధూమపానం వంటి దుర్వ్యసనాలకు దూరంగా ఉండి వివిధ క్రీడల ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంచుకోవాలని క్రీడాకారులకు సూచించారు. అదేవిధంగా వ్యాయామ ఉపాధ్యాయులు బసంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రీమియం లేగ్ పోటీలలో 7 టీమ్ లు పాల్గొంటాయని 15వ తేదీన బహుమతి అందిస్తామన్నారు కార్యక్రమంలో కిరణ్ గౌడ్, వెంకట రాములు గౌడ్, నర్సిరెడ్డి, క్రీడాకారులు, శ్రీరామసేన కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరాటేలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుంది



**మక్తల్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో డ్రైగన్ షోటో ఖాన్ కరాటే డు స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ గ్రీటింగ్ టెస్ట్ లో భాగంగా చిట్యాల, ముస్లాయిపల్లి, అనుగొండ, మక్తల్ నుండి కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి చిట్యాల గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మయ్య ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు కరాటేలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని. కరాటే ఒలంపిక్ లో ఉండడం కరాటే సర్టిఫికెట్స్ 2% కోటాలో ఉండడం మీ భవిష్యత్తుకు చాలా ఉపయోగపడతాయని కరాటే విద్యార్థిని విద్యార్థులు నేటి బాలలే రేపటి తరాలకు పునాదులు అన్నారు. కరాటే విద్యార్థులు కరాటేలో రాణిస్తే ఆర్మీలో దేశ రక్షణ కొరకై అదేవిధంగా పోలీస్ శాఖలో మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అనంతరము కరాటే వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులను కరాటే లో తీర్చిదిద్దుతున్నటువంటి మాస్టర్ చాంద్ పాషాను అభినందించారు. ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ అబ్దుల్ హుస్సేన్, కో ఆప్షన్ నెంబర్ రహమత్ పాషా, కరాటే చీఫ్ ఎగ్జామినర్, చింతకాయల దత్తు, కే. దత్తు, పుల్లరి వెంకటేశ్, కరాటే టోర్నమెంట్ ఇంచార్జ్ ఎండి. సలీంలు, కరాటే మాస్టర్లు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## 2005 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీలోని శ్వేత విద్యా మందిర్ హై స్కూల్ లో 2005 నూతన సంవత్సరం శ్వేతా విద్యా మందిర్ నామకరణతో క్యాలెండర్ ను శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జి ఆవిష్కరించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 2005 సంవత్సరంలో మంచి ఫలితాలు తీసుకువచ్చి పాఠశాలలకు గుర్తింపు తీసుకురావాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుహరా, శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## క్రీడలు జీవితంలో భాగం కావాలి :ఎస్.ఐ విక్రమ్



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోలగుట్ట తాండ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వడిత్యావత్ భాస్కర్ నాయక్ తన తమ్ముడైన లక్ష్మణ్ నాయక్ పేరుపైన స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను అమ్మాపూర్ గేట్ దగ్గర మైదానంలో నిర్వహిస్తున్నాడు. ఈక్రీడలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన నవాబుపేట్ మండల ఎస్ఐ విక్రమ్ ఈక్రీడలు నిర్వహిస్తున్న,వడిత్యావత్ భాస్కర్‌నాయక్‌ను అభినందిస్తూ, మాట్లాడుతూ ప్రతి మనిషి ప్రతిరోజు వ్యాయామం చేయాలని, ముఖ్యంగా యువత క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని,క్రీడల వల్ల శారీరక మానసిక ఆరోగ్యంతో పాటు ఉల్లాసం ఆనందం చేకూరుతాయని,క్రీడల వల్ల ఇరుజట్ల సభ్యుల మధ్య స్నేహభావం పెంపొందుతుందని, క్రీడల వల్ల ప్రస్తుత సమాజంలో వస్తున్నటువంటి బిపి, షుగర్, కండరాల బలహీనత,వంటి చాలా రోగాలను జయించవచ్చని,విద్యార్థులు ముఖ్యంగా చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, యువతరానికి దిశా నిర్దేశం చేశారు.ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యువక్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి

### - 5 ద్విచక్రవాహనాలు, ఆటో, 6వేల7వందల నగదు స్వాధీనం

### - ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏక్లాస్పూర్ గ్రామ శివారులో కొంతమంది డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతుండగా టాస్కోర్స్, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి ఐదు మందిని అదుపులోకి తీసుకుని 5 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, 6వేల 7 వందల నగదును స్వాధీనం చేసుకున్నారు. యాబాన్న, వెంకటయ్య ,మిగులాన,మహేష్ ,కృష్ణయ్య ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ స్టేషన్కు తరలించి గేమింగ్ ఆక్ట్ ప్రకారం వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా పేకాట ఆడిన, కోడిపందాలు ఆడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## బిజెపి మండల అధ్యక్షులుగా గున్న ఆనంద్ రెడ్డి



**వంగూరు మేజర్ న్యూస్.** మండల పరిధిలోని రంగాపూర్ గ్రామానికి చెందిన గున్న ఆనంద్ రెడ్డి మండల బిజెపి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ మేరకు బిజెపి జిల్లా సంస్థాగత ఎన్నికల కమిటీ శనివారం ప్రకటించింది. ప్రస్తుతం ఆనంద్ రెడ్డి రంగాపూర్ సింగిల్ విండో డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గతంలో ఏబీవీపీ లో చురుకుగా పనిచేయడంతో బిజెపి అధిష్టానం మండల అధ్యక్షులుగా కట్టబెట్టడం జరిగింది. మండల అధ్యక్ష పదవి కట్టబెట్టడంపై మరింత బాధ్యత పెరిగిందని పార్టీలో ప్రతి ఒక్కరి సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని ఆనంద్ రెడ్డి తెలిపారు.

# అది మావోల లేఖ కాదు.. గిట్టని వారి పని

### - ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిపై ఆరోపణలన్నీ అవాస్తం - లేఖ రాసిందెవరో త్వరలో తేలుతుంది

### - జడ్చర్ల సీనియర్ కాంగ్రెస్ నేతల వెల్లడి

**జడ్చర్ల, మేజర్ న్యూస్:** జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిపై మావోయిస్టుల పేరిట వచ్చిన లేఖలో ఎలాంటి వాస్తవం లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్పష్టం చేసారు. అనిరుధ్ రెడ్డి ఎమ్మెల్యే కాకముందు చేసిన పాదయాత్రలో ఏ హామీలైతే ఇచ్చారో ఆ హామీలను నెరవేర్చుకొనే దిశగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నారని, ఇది చూసి ఆయనంటే గిట్టనివారే మావోయిస్టుల పేరుతో ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డారని అనుమానం వ్యక్తం చేసారు. జడ్చర్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాదిమి శివకుమార్, నిత్యానందం, అశోక్ యాదవ్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగానే శివకుమార్ మాట్లాడుతూ, జడ్చర్ల నియోజకవర్గంలో అభివృద్ధి, అవినీతి నియంత్రణే ధ్యేయంగా అనిరుధ్ రెడ్డి పని చేస్తున్నారని చెప్పారు. భూకబ్జాలకు పాల్పడుతూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్న వారిని ఎమ్మెల్యే అణిచివేసారని, అవినీతికి పాల్పడింది తన బంధువులైనా ఎవరినీ వదిలిపెట్టకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఎలాంటి అవినీతి అక్రమాలకు తావివ్వని నిఖార్సైన వ్యక్తి అనిరుధ్ రెడ్డి అని పేర్కొన్నారు.అలాంటి వ్యక్తిపై బురద చల్లాలనే ఉద్దేశ్యంతో ఉన్న వ్యక్తులో, పార్టీలో ఇలాంటి పని చేసి ఉంటాయని అనుమానం వ్యక్తం చేసారు. నిత్యానందం మాట్లాడుతూ, రంగారెడ్డిగూడలో మావోయిస్టుల పేరిట ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా వేసిన లేఖ మావోల పని కాదని, ఇది ఎమ్మెల్యే అంటే గిట్టనివారు చేసిన పని అని అభిప్రాయపడ్డారు. ఆ లేఖలో కేవలం రంగారెడ్డి గూడ గ్రామానికి సంబంధించిన అంశాలను మాత్రమే రాయడం, ఆ గ్రామానికి చెందిన ఎమ్మెల్యే అనుచరులను గురించి మాత్రమే ప్రస్తావించడం తమ అనుమానానికి కారణమని తెలిపారు. అనిరుధ్ రెడ్డి ఎమ్మెల్యే కాకముందు చేసిన పాదయాత్రలో ఏ హామీలనైతే ఇచ్చారో, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆ హామీలన్నింటినీ నెరవేర్చే విధంగా పని చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. పాదయాత్రలో చెప్పిన విధంగానే నియోజకవర్గంలోని 28వేల మంది విద్యార్థులకు ఉచితంగా బాటా బూట్లను పంపిణీ చేసారని, తాను పాదయాత్ర చేసిన సమయంలో రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని గమనించి ఆ రోడ్ల అభివృద్ధి కోసం రూ.100 కోట్లకు పైగా నిధులను తీసుకొచ్చారని, ప్రస్తుతం ఆ రోడ్ల పనులన్నీ పురోగతిలో ఉన్నాయని గుర్తు చేసారు. ఒక్క ఏడాది కాలంలోనే జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఏ ఎమ్మెల్యే తీసుకురానన్ని నిధులను తీసుకువచ్చారని నిత్యానందం చెప్పారు. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా మావోల పేరుతో లేఖ రావడం అనుమానాస్పదంగా ఉందని అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్నో అక్రమాలు జరిగినప్పుడు రాని మావోల లేఖ ఇప్పుడు ఎలా వస్తుందని పేర్కొన్నారు. ఈ లేఖ విషయంగా పోలీస్ డిపార్ట్ మెంట్ కూడా సీరియస్ గా ఉందని రెండు, మూడు రోజుల్లోనే దీని వెనకున్న వ్యక్తులు ఎవరో తెలుస్తుందని చెప్పారు. అశోక్ యాదవ్ మాట్లాడుతూ, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అంటే గిట్టనివారే మావోల పేరుతో ఆయనపై దుష్ప్రచారం చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేను బద్నాం చేయలనే ఉద్దేశ్యంతోనే ఇలా చేస్తున్నారని, ఇది రాజకీయంగా ఆయనను ఎదుర్కోలేని వ్యక్తుల పన్నాగమేనని అభిప్రాయపడ్డారు. అనిరుధ్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత జడ్చర్లలో భూములు కొనలేదని, పైగా ఉన్న భూములు కూడా అమ్ముకున్నారని చెప్పారు. రంగారెడ్డిగూడ దేవుని మాన్యాలను కాపాడింది కూడా అనిరుధ్ రెడ్డేనని అన్నారు. అభివృద్ధే ధ్యేయంగా సంక్షేమ పథకాలను తీసుకొస్తున్న ఎమ్మెల్యేపై బురదచల్లే ప్రయత్నం తగదని హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ తంగెళ్ల జ్యోతి, జడ్చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బూర్ల వెంకటయ్య, మిడ్జిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుక్కా వెంకటేశం, రాజుగౌడ్, ఖాజా, నర్సింహులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో గాంధీ, అంబేద్కర్‌ల ప్రతిబింబాలు ఆశయాలను కనుమరుగు చేసే ప్రయత్నం జరుగుతోంది

### - మహాత్మా గాంధీజీ ముని మనవడు తుషార్ గాంధీ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ప్రస్తుతం దేశంలో మహాత్మా గాంధీజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల ప్రతిబింబాలు ,ఆశయాలను కనుమరుగు చేసే ప్రయత్నం జరుగుతుందని, వారి ఆశయాలు ఆదర్శాలను అనుసరించి ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని మహాత్మా గాంధీ ముని మనవడు తుషార్ గాంధీ అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ శివార్చక విజయ్ కుమార్ బాపు బాటలో సత్యశోధనా అనే కార్యక్రమం ద్వారా ఉమ్మడి మహబూబ్ నగర్ వ్యాప్తంగా 100 రోజులపాటు 1000 కిలోమీటర్ల పాదయాత్ర ముగింపు కార్యక్రమానికి మహాత్మా గాంధీ ముని మనవడు తుషార్ గాంధీ అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతకుముందు అచ్చంపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, సమావేశం నిర్వహించే ప్రాంగణానికి పాదయాత్రతో వెళ్లారు.ఈ సందర్భంగా తుషార్ గాంధీ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల ప్రతిబింబాలు, ఆశయాలు ప్రజలకు చేరకుండా కనుమరుగు చేయాలనే కుట్ర జరుగుతుందని, అందుకు దేశ పౌరులు, దేశ ఔన్నత్యాన్ని గుర్తింపును కొనసాగించేలా మహనీయులు ఆశయాలు ఆదర్శాలను అనుసరించి ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు, గాంధీ స్మారక నిధి జాతీయ కార్యదర్శి సంజయ్ సింగ, టీ షాట్ సీఈఓ వేణుగోపాల్ రెడ్డి, తెలంగాణ గాంధీ స్మారక నిధి అధ్యక్ష కార్యదర్శులు భూదానం సుబ్బారావు, కోదాటి రంగారావు, గాంధీ కింగ్ ఫౌండేషన్ సర్వోదయ ప్రసాద్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గున్న రాజేందర్ రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ మాధవరెడ్డి, పాదయాత్ర ఆహ్వానం కమిటీ కన్వీనర్ గార్లపాటి సుదర్శన్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు మరియు కౌన్సిలర్లు, పాదయాత్ర కోఆర్డినేటర్స్ డాక్టర్ మురళీధర్, అబ్దుల్ హక్, నాగం రఘురాం రెడ్డి, అబ్దుల్ రహమాన్, భీంపల్లి శ్రీకాంత్, బడేసాబ్, ఎస్.శ్రీధర్, బ్రహ్మచారి, జీ.మురళీధర్ రావు, ఆర్యవైశ్య మహిళా సంఘ అధ్యక్షురాలు సౌజన్య, జిల్లా నాటక సమాజాల సమైక్య అధ్యక్షులు ఆర్. సత్యం మరియు గాంధేయవాదులు ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం, చందా లింగయ్య, స్వామినాథన్, ఈదర గోపీచంద్, రామానుజ స్వామి, సురేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి గొంతులు- లక్ష డప్పుల మహాప్రదర్శన రథయాత్ర నువిజయవంతం చేద్దాం

### - కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 7న హైదరాబాద్లో జరుగు వెయ్యి గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కోసం ఈ నెల వనపర్తి జిల్లాకు రథయాత్ర విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి మాదిగ బిడ్డ డప్పు తీసుకొని కు రావాలని ఎంఎస్పి అజ్జపాగ లక్ష్మణ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్ పి) వనపర్తి జిల్లా కన్వీనర్ పిలుపునిచ్చారు. ఈరోజు మదనాపురం మండల కేంద్రంలో లో ఎమ్మార్పీఎస్ మదనాపురం మండల కన్వీనర్ అజ్జ పాగ మాసన్న మాదిగ మదనాపురం మండలం ఇంచార్జ్ ఎనుముల వెంకటేశ్వర్లు మాదిగ అధ్యక్షతనజరిగిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా సమన్వయకర్త ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఎస్సీల వర్గీకరణ చేస్తానని అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా మాదిగలను మోసం చేస్తున్నందుకు నిరసనగా మాదిగల ఆవేదన ఆగ్రహం అంటే ఏంటో చూపించడానికి మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ వెయ్యి గొంతుల లక్ష డప్పుల మహా ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎస్సీల వర్గీకరణ ఆలోపు చేస్తే ప్రభుత్వానికి అనుకూలంగా మాదిగలు సంతోషంగా డప్పు కొడతారని వర్గీకరణ చేయకుండా ఇంకా మాదిగలను మోసం చేస్తే ప్రభుత్వానికి చావు డప్పు కొట్టి మాదిగల ఆగ్రహం చూపిస్తామని హెచ్చరించారు ఇప్పటికే సమాజంలోని కవులు కళాకారులు మేధావులు పార్టీలు కుల సంఘాలు ప్రజా సంఘాలు ప్రతి ఒక్కరూ హైదరాబాదులో జరుగు వెయ్యి గొంతులు- లక్షల డప్పుల ప్రదర్శనకు సంఘీభావంగా తమ మద్దతు తెలిపారని మాదిగలకు అండగా ఉంటామని వర్గీకరణ చేయకుండా జాప్యం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యతిరేకంగా పోరాటం చేయడానికి మాదిగల పక్షాన నిలబడడానికి సమస్త సమాజం కంకణబద్ధమైందని గుర్తు చేశారు. వనపర్తి జిల్లా అన్ని మండలాల కేంద్రంలో జరుగు డప్పుల ప్రదర్శనకు విచ్చేస్తున్న సందర్భంలో ప్రతి ఒక్క గ్రామం నుండి ప్రతి మాదిగ బిడ్డ డప్పును చంకనేసుకుని మాదిగ కూడాలకి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అజ్జపాగ మాసన్న మాదిగ ఎమ్మార్పీఎస్ మదనాపురం మండలం ఇంచార్జ్ అజ్జకొలు రాములు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులుదండు శ్రీనివాసులు మాదిగ ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు వెంకటేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులుఎన్ వెంకటేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి మండల అధ్యక్షులుగా మట్ట నరేష్ గౌడ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తోటపల్లి గ్రామానికి చెందిన మట్ట నరేష్ గౌడ్ కల్వకుర్తి బిజెపి మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు బిజెపి జిల్లా సంస్థాగత ఎన్నికల కమిటీ శనివారం ప్రకటించింది. గతంలో మట్ట నరేష్ గౌడ్ ఏబీపీ మండల బాగ్ కన్వీనర్‌గా, తోటపల్లి గ్రామ ఉపసర్పంచిగా, మండల బిజెపిలో చురుకుగా పనిచేయడంతో గుర్తించిన బిజెపి అధిష్టానం మండల అధ్యక్ష పదవి కట్టబెట్టడంపై మరింత బాధ్యత పెరిగిందని నరేష్ గౌడ్ పేర్కొన్నారు, పార్టీలో ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని నరేష్ గౌడ్ తెలిపారు, రానున్న స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపుకు కృషి చేస్తానని నరేష్ గౌడ్ పేర్కొన్నారు, నియామకానికి సహకరించిన జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, జిల్లా అధ్యక్షులు ఎల్లెని సుధాకర్ రావు, మండల నాయకులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## శివకుమార్‌ను అభినందించిన కేంద్రమంత్రి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్‌ను శనివారం ఢిల్లీలో జరుగుతున్న "వికసిత్ భారత్ యంగ్ లీడర్స్" డైలాగ్ జాతీయ యువజన ఉత్సవాల్లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అభినందించారు. అనంతరం శాలువాతో సత్కరించి ప్రత్యేక బహుమతి అందజేసినట్లు శివకుమార్ తెలిపారు, శివ కుమార్ చేస్తున్న సేవా కార్యక్రమాలు, రైతులకు చేస్తున్న కృషి పై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు వివరించారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కేంద్ర మంత్రి సూచించినట్లు శివకుమార్ తెలిపారు.

## చలో బహిరంస

### - ఎస్సీలను విడదీయడానికి కుట్ర పండుతున్న మతోన్మాదులను తరిమి కొడుదాం

### - మాల మహానాడు నాయకుడు శ్రీనివాసులు



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 9వ తారీకు మాల దెబ్బ రుచి చూయించుటకు ఆఖరిపోరాటంకై ఐదు లక్షల మందితో హైదరాబాద్ నడిబొడ్డున దిగ్బంధం చేయుటకు నీవు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారసుడవైతే మాల డాక్టర్ వై నా మాలటీచర్ వైన ,మాల పనోడివైన ,మాల ప్రొఫెసర్ అయిన ,మాల కలెక్టర్ అయిన ,ఏ అధికారి వైనా ,మాల ఎమ్మెల్యే వైన, మాల ఎంపీవైనా ,మాలమంత్రివైనా ,నీవు మాలోడివి అయితే చాలు మన అంబేద్కర్ , రచించిన రాజ్యాంగాన్ని మను వాదులతో చేతులు కలిపి అంతం చేయాలని చూస్తున్న అహంకారులకు బుద్ధి చెప్పుటకు మాల పోతురాజు వేషంలో కాటికాపరివేషంలో రైతు కూలి వేషంలో పెదమాలవేషంలో మాల దాసరి వేషంలో సలవాది వేషంలో బ్యాగరివేషంలో నేతకానివేషంలో జంగిలి కాపరి వేషంలో, తలారివేషంలో, గ్రామ కాపరివేషంలో ,కట్టె సాము వేషంలో, తాంబూర వేషంలో ,మరియు ముష్టి యుద్ధం వేషం, మాలమధ్యల వేషం ,ధరించి మాలల చత్త చాటుటకు నీవు మాల పుట్టుక పుట్టి ఉంటే రా తరలిరా ఫిబ్రవరి 9వ తారీకు ప్రాణాలైనా అర్పిద్దాం, రాజ్యాంగాన్ని మనువాదుల చర నుండి విడిపిద్దాం.

## కలెక్టరేట్‌లో ఘనంగా వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్‌లో శనివారం వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా ఏర్పాటు చేసిన ఈ జయంతి వేడుకల కు ఆర్డిఓ రామచందర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై వడ్డెర ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి,పూజలు చేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ వడ్డెర ఓబన్న సేవలను కొనియాడారు. వడ్డెర ఓబన్న స్ఫూర్తితో ముందుకు సాగా లని సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డిపిఆర్ఓ ఎంఏ రషీద్, ఎస్. సి. అధికారి ఉమాపతి,వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఎర్రమంజలి దత్తు తదితరులు పాల్గొన్నారు

## తుషార్ గాంధీని సన్మానించిన లోకల్ ఆటో యూనియన్ నేతలు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ మనవడు అచ్చంపేట పాదయాత్రలో భాగంగా శనివారంఅచ్చంపేట పట్టణానికి వచ్చిన సందర్భంగా పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ నాయకులు గాంధీ మహాత్ముడి మనవడు తుషార్ గాంధీ కి ఘనంగా స్వాగతం పలుకుతూ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజంగా అచ్చంపేట ప్రాంతానికి మహాత్మా గాంధీ గారే వచ్చినట్టుగా హర్షం వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ అహింస,శాంతి, ధర్మాన్ని, పాటించిన మహానుభావులు మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాలని అన్నారు.పాదయాత్ర చేపట్టినటువంటి విజయకుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్ రహీం లోపల ఆటో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ, గౌరవ అధ్యక్షులు అశు, గౌరవ సలహాదారులు కాజమీయా, గౌరవ పెద్దలు చందు, గౌరవ పెద్దలు కాజమీయా పెద్దలు హరి సింగ్, తదితరులు ఉన్నారు.

## గాంధీజీ ఆశయాలు అందరికి ఆదర్శం



**అచ్చంపేట మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ మనవడు తుషార్ గాంధీ చేపట్టిన సత్యశోధక్ పాదయాత్రలో భాగంగా శనివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణానికి చేరుకున్న సందర్బంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మోపతయ్య తుషార్ గాంధీని శాలువాతో సన్మానించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ, మోపతయ్య మాట్లాడుతూ గాంధీజీ సూచించిన మార్గంలో ప్రజలందరూ సత్యం, అహింస మార్గంలో నడుస్తూ క్రమశిక్షణ అలవార్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు నిరంజన్, ముదిరాజ్ పాల్గొన్నారు.

## మృతురాలికి నివాళ్లు అర్పించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం శ్రీనివాస పూర్ చెందిన కొమారి చెన్నమ్మ అనారోగ్యం వల్ల మరణించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకొని నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు రమేష్ గౌడ్, రైతు సమితి అధ్యక్షులు శ్రీనివాసపూర్ నరసింహ, బాబు నాయక్, సెవ్య నాయక్ పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ అధ్యక్షులుగా గన్నోజు బాబిదేవ్ నియామకం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన గన్నోజు శివకృష్ణ (బాబిదేవ్) కల్వకుర్తి పట్టణ బిజెపి అధ్యక్షులుగా నియమకమయ్యారు. శనివారం ఈ సందర్భంగా బాబిదేవ్ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పనిచేయడంతో గుర్తించిన పార్టీ పట్టణ అధ్యక్ష పదవి ప్రకటించినట్లు బాబిదేవ్ తెలిపారు, పార్టీలోని ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతానని, పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని బాబీ దేవ్ తెలిపారు, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో పట్టణంలో బిజెపి జెండా ఎగరేడమే లక్ష్యంగా పనిచేస్తామని బాబీ దేవ్ పేర్కొన్నారు. నియామకానికి సహకరించిన జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, జిల్లా అధ్యక్షులు సుధాకర్ రావు, మండల పట్టణ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆటో డ్రైవర్స్‌కు అవగాహన సదస్సు నిర్వహించిన ఐజ ఎస్సై



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మండల కేంద్రంలో శనివారము మధ్యాహ్నం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆటో డ్రైవర్స్ కు అవగాహన సదస్సు నిర్వహించారు. అయిజ సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతు పట్టణంలో లోకల్ ఆటోలు ఎక్కువగా రవాణా సౌకర్యంలో ఉపయోగపడుతున్నందున చిన్న చిన్న పనుల్లోకి ప్రస్తుత కాలంలో ప్రజలు లోకల్ ఆటోలను ఆశ్రయిస్తున్నారు కాబట్టి మీరు రోడ్డు నియమాలు తెలుసుకొని డ్రైవర్గా కొనసాగాలని అన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మరియు రోడ్ రక్షణ నిబంధనల గురించి చర్చించి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లతోపాటు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## అయిజలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన చేనేత కార్మికులు



**ఐజ మేజర్ న్యూస్ :** చేనేత కార్మికుల సంక్షేమం కొరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత కార్మికుల స్థితిగతులను పరిశీలించి వారి సంక్షేమం గురించి ఆలోచించి,చేనేత కార్మికుల కొరకు,తెలంగాణ చేనేత అభయహస్తం పథకం అమలుకు సంబంధించిన మార్గదర్శకాలను నిన్న అంటే జనవరి 10న ప్రకటిస్తు జీవో జారీ చేసిన విషయము తెలిసిందే, ఇందుమూలముగా చేనేత కార్మికులు జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ తాలూకా అయిజ పట్టణంలోని కొత్త బస్టాండు సమీపంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా చేతన్నలు మాట్లాడుతూ.. చేనేత అభయహస్తం పథకం అమలుకు విధివిధానాలు ఖరారు చేసిన 1నేతన్న పొదుపు త్రిపుల్ ఫండ్, 2 నేతన్నకు భద్రత చేనేత భీమా, 3 రైతన్న భరోసా పథకాలకు జీవో జారీ చేసినదుకు,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, చేనేత మినిస్టర్ తుమ్మల నాగేశ్వరరావు కి ధన్యవాదాలు తెలిపారు.

## వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ పట్టణ కేంద్రంలోని కేబీఎస్ బ్యాంక్ ఎదురుగా ఉన్న ప్రధాన కూడలిలో ఐజ మండల వడ్డెర సంఘం మరియు ఐజ మండల అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వడ్డెర ఓబన్న 218వ జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి ప్రధాన అనుచరుడిగా ఉంటూ ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడ లాడించిన వీరుడని , భావితరాలకు ఆదర్శప్రాయుడని, ఆయన చరిత్ర రాబోయే తరాలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ పాఠ్యపుస్తకాలలో ఆయన చరిత్రను ప్రచురించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమానికి అఖిలపక్ష కమిటీ నాయకులు, ఐజ మండల వడ్డెర సంఘం నాయకులు,ఐజ మండల పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### - వెల్దండ పిఎసిఎస్ చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు



**చారకొండ మేజర్ న్యూస్ :** మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన ఎల్కా శ్రీను శనివారం మృతి చెందాడు విషయం తెలుసుకున్న వెల్దండ పిఎసిఎస్ చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు ఎల్కా శ్రీను మృతదేహంపై పూలమాలు వేసి నివాళులు అర్పించారు కుటుంబసభ్యులను పరామర్శించి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముస్తఫా ముజ్జుబాయ్, డిసిసి ప్రధాన కార్యదర్శి బాలరాజ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు రంగినేని కమలాకర్ రావు, రాములు యాదవ్, జంగయ్య యాదవ్, సిరాజ్ ,మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు



**మదనపురం మేజర్ న్యూస్ :** మదనాపురం వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డెర ఓబన్న218 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. దేవరకద్ర నియోజకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డే కృష్ణ మాట్లాడుతూ మొదటి స్వాతంత్ర ఉద్యమానికి పదేళ్ల ముందే బ్రిటిష్ పాలకులను ఎదిరించిన. రాయలసీమ కొదమసింహం వడ్డెర జాతి ఆణిముత్యం స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్న జయంతి సందర్భంగా .ఆ .ధైర్యశాలి కి జోహార్లు అర్పించారు .వడ్డెర సామాజ వర్గానికి రాజకీయంగా ప్రతినిత్యం సంక్షేమాలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డే బాలస్వామి, వెంకటేష్, బాలరాజు, రాజన్న, కురుమన్న, వెంకటన్న, బాలకృష్ణ, పెద్దరాజు, శివుడు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే

### - రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం పేరుతో గుండారాజ్యం చలాయిస్తున్నారు



**నారాయణపేట మేజర్‌న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పైన జరిగిన దాడిని నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది కచ్చితంగా కాంగ్రెస్ గుండాల దాడిగా పరిగణిస్తున్నానని అన్నారు ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ అలవాటుగా మారిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణలో గుండారాజ్యం చలాయిస్తుందన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కాంగ్రెస్ పార్టీ గుండాలను పంపి దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్య ఎన్నుకున్న ప్రజలతోపాటు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలపై, నాయకులపై, పార్టీ కార్యాలయాల పైన దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతుందని పదేళ్లపాటు ప్రశాంతంగా కొనసాగిన తెలంగాణ రాష్ట్రం, ఈరోజు అరాచకాలకు చిరునామాగా మారిందని, దాడులు, గుండాగిరి తమ మార్కు పాలన అని కాంగ్రెస్ పార్టీ మరోసారి నిరూపించుకుంటోందాని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా పార్టీ కార్యకర్తల, నాయకుల జోలికి, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం తప్పదు వెంటనే బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలతో పాటు, వారి వెనుక ఉన్న జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## హిందూ వ్యతిరేక ధోరణి విడాలి

### - రఘువీర్ యాదవ్ న్యాయవాది బిజెపి జిల్లా అధికార ప్రతినిధి



**నారాయణ పేటజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ సభలో ప్రోటోకాల్ ను పాటించకుండా సంబంధిత బిజెపి ఎంపీలను ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలను పిలువక పోవడమే కాకుండా మతోన్మాద పార్టీకి చెందిన ఎంపీ సమక్షంలో హిందూ వ్యతిరేక ధోరణి లో మాట్లాడి తెలంగాణలోని హిందువుల మనోభావాలను కించపరిచిన సెక్యులర్ ప్రభుత్వం మైనార్టీల పండుగలైన క్రిస్మస్ రంజాన్ ఈద్ తదితరుల పండుగలకు నజరాలన అందించడం సరైన పద్ధతి కాదని రఘువీర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది బిజెపి జిల్లా అధికార ప్రతినిధి తీవ్ర స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం పై మండిపడ్డారు అదేవిదంగా హిందూ పండుగలైన దసరా దీపావళి సంక్రాంతి పండుగలు వస్తే చాలు ఆర్టీసీ చార్జీల పెంచడం దారుణమన్నారు మూడింతలుగా స్పెషల్ బస్సుల రేట్లను పెంచి హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యవహరిస్తే యావత్ హిందూ సమాజం చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదన్నారు

# చిన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

### - ఆపరేషన్ స్మైల్ కింద 37 మంది పిల్లల పట్టివేత - ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** చిన్నపిల్లలను పనిలో పెట్టుకుంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అన్నారు. శనివారం ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమంలో భాగంగా గత వారం నుండి నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 37 మంది బాలా కార్మికులను, 17 బాలురు, 20 బాలికలను ఆపరేషన్ స్మైల్ టీం పట్టుకోవడం జరిగిందని వారిని షెల్టర్ హెూమ్ కి తరలించడం జరిగిందనీ తెలిపారు. అనంతరం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా వారికి కౌన్సెలింగ్ ఇచ్చి విద్యార్థు లను స్కూల్లోకి పంపించడం జరుగుతుందని అన్నారు. పనిలో పెట్టుకున్న వారికి జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు జిల్లాలో ఎవరైనా 18 సంవత్సరాలు లోపు పిల్లలను పనిలో పెట్టు కుంటే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని ఎస్పీ హెచ్చరించారు. ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైందని దానిని అనుభవించటం ప్రతి పౌరుని హక్కు అని కొంత మంది క్షినికావేశంలో కొందరు పిల్లలు తొందరపాటుతో చిన్నచిన్న విషయాలకి తల్లిదండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని అన్నారు. ఈ అవకాశాన్ని ఆసరాగా తీసుకుని కొంత మంది వారిని ప్రమాదకర పనులు చేయిస్తూ వారి జీవితాలతో ఆడు కుంటున్నారని అన్నారు.అలాంటి వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. తప్పిపోయిన పిల్ల లను వెతికి దర్పన్ అప్లికేషన్ ద్వారా వారిని గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచి వారికి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి చదువుకునెల చూస్తా మని తెలిపారు. నారాయ ణపేట జిల్లా పరిధిలో ఎవరై నా చిన్న పిల్లల్ని పనులకు పంపించిన, వెట్టిచాకిరి చేయించిన వారి సమాచారా న్ని ప్రజలు 1098 కి గాని లేదా112, డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# మక్తల్ ఉపాధ్యాయ పోస్టులు మక్తల్ మండలానికి కేటాయించాలి



**మఖ్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ మండలం నుండి తొలగించి మద్దూరు మండలానికి షిఫ్ట్ చేయబడ్డ రెండు ఉపాధ్యాయ పోస్టులను వెంటనే మఖ్తల్ మండలంలో ఖాళీలు ఉన్న పాఠశాలలకు కేటాయించే విధంగా చొరవ తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి పి ఆర్ టి యు జిల్లా గౌరవాధ్యక్షులు తిరుపతి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి ఎల్లప్ప, జి బాబు లు ఎమ్మెల్యే ని వారి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ముష్టిపల్లి పాఠశాల స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్, పంచలింగాల పాఠశాల నుండి స్కూల్ అసిస్టెంట్ గణితం పోస్టులను జిల్లా విద్యాధికారి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులను పరిగణలోకి తీసుకొని మఖ్తల్ మండలం యొక్క రెండు యస్.ఏ పోస్టులను మద్దూర్ మండలం దోరేపల్లి పాఠశాలకు అకారణంగా షిఫ్ట్ చేయడం జరిగిందని తెలిపారు. మఖ్తల్ మండలంలో ఇప్పటికే ఉపాధ్యాయుల కొరత చాలా ఎక్కువగా ఉండడం విద్యార్థులు నష్టపోతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పోస్టులను తిరిగి మఖ్తల్ మండలానికి ఖాళీలు ఉన్న అవసరమైన పాఠశాలకు కేటాయించేలా పై అధికారులతో మాట్లాడి ఆదేశించాలని కోరారు. తిరిగి మండలానికి పోస్టులను కేటాయించే విధంగా, ఉపాధ్యాయుల కొరతను తీర్చి విద్యార్థులకు తగు న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని తిరుపతి, బాబు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పకుండా జిల్లా విద్యాధికారి తో మాట్లాడి అవసరమైనచో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అనంతరం పిఆర్టియు టీయస్ 2025 నూతన సంవత్సర సంఘ డైరీని సభ్యులందరి సమక్షంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, రామ్ కిరణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు విదుర్ కుమార్, చంద్రశేఖర్, లతో పాటు మండల కార్యవర్గ సభ్యులు అశోక్, వరుణ్ కుమార్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజ లను విక్రయించిన,వినియోగించిన కఠిన చర్యలు

### - కిరాణా షాపులను తనిఖీ చేసిన ఎస్సై వెంకట స్వామి



**అలంపూర్ మేజర్ న్యూస్ :** గాలి పటాలను ఏగరవేసేందుకు వినియోగించే వాటిలో చైనా మాంజ లను ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకట స్వామి తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ టి .శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు అలంపూర్ పట్టణం లోని పలు కిరాణం షాప్స్ లలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజ వినియోగించకుండా దుకాణాల పై తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే చైనా మాంజాలతో పర్యవరణానికి విపత్తుగా మారడంతో పాటు చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. చైనా మాంజను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారు. అదే క్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో చైనా మంజా ను జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిషేధించడం జరిగిందనీ అన్నారు. ప్రజలు సైతం చైనా మాంజా వినియోగించకుండా ఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేసుకోవాలని, అలాగే ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ జిల్లా ఎస్సై సూచించారు.

# అఖిల భారత యాదవ మహాసభ నూతన మండల కమిటీ ఎన్నిక



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ రఘువీర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నప్ప యాదవ్, జిల్లా కోశాధికారి గోపాల్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు శశికాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నారాయణపేట మండల నూతన కమిటీని శనివారం జిల్లా కేంద్రంలో ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా తిర్మలాపురం ఎంపీటీసీ బసప్ప యాదవ్ అధ్యక్షులుగా పేరపల్ల చందు యాదవ్ ను, ప్రధాన కార్యదర్శిగా గోవింద యాదవ్ ను, ఉపాధ్యక్షులుగా అభంగాపూర్ బాలప్ప యాదవ్ , కోటకొండ చెన్నప్ప యాదవ్, బసిరెడ్డ్ పల్లి పెంటప్ప యాదవ్, కార్యదర్శులుగా మల్లేష్ యాదవ్, వెంకటప్ప యాదవ్, నర్సింలు యాదవ్, యూత్ అధ్యక్షులుగా కొల్లంపల్లి కళ్యాణ్ యాదవ్,అభంగాపుర్ నగేష్ యాదవ్ ను ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నారాయణపేట మండల యాదవ కులపెద్దలు తదితరులు పాల్గొన్నారు

# చేనేత అభయ హస్త ప్రకటనపై సీఎం చిత్ర పటానికి పాలభిషేకం



**కోస్గిమేజర్ న్యూస్:** నేత కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత అభయ హస్త పథకం ప్రకటించడం పట్ల మండల చేనేత కార్మిక సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలభిషేకం నిర్వహించారు.శనివారం పట్టణంలోని శివాజి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్ రాజ్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులు కార్మిక సంఘ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేనేత అభయ హస్త పథకం ద్వారా తెలంగాణ చేనేత పొదుపు,తెలంగాణా నేతన్న భద్రత,తెలంగాణ నేతన్నకు భరోసా లాంటి పథకాలను ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు.అనేక ఏళ్లుగా చేనేత కార్మికులు ఎదుకొంటున్న బాధలను ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని,నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు చేనేత అభయ హస్త పథకం తీసుకురావడం అభినందనీయమన్నారు.

# కురుమూర్తి స్వామి గిరి ప్రదర్శనకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**అమరచింత, మేజర్ న్యూస్:** శ్రీ కురుమూర్తి స్వామి గిరి ప్రదర్శన కోసం అమరచింత మున్సిపాలిటీ నుంచి అయ్యప్ప ఆలయం నుంచి శనివారం అయ్యప్ప స్వాములు, విశ్వహిందూ పరిషత్ నాయకులు పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రగా 50 మంది దాకా అయ్యప్ప స్వాములు బయలుదేరి వెళ్లారు. శ్రీ కురుమూర్తి స్వామి గిరి ప్రదర్శన దర్శనం కోసం పాదయాత్రగా స్వామిని దర్శించుకోవడం సంతోషకరమైన అయ్యప్ప స్వాములు అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మేడం కృష్ణ, క్యామ భాస్కర్, కమలాకర్ గౌడ్, రవికాంత్, అంజి గౌడ్, శివాజీ, కృష్ణమూర్తి, విజయ్ యాదవ్, మహేందర్, సత్యనారాయణ, భరత్ తదితరులు ఉన్నారు .

# గుడికి విరాళంగా హ్యాపీ బెల్ భవద్గీత అందజేసిన మాజీ సర్పంచ్



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** మండలం పరిధిలోని నాగసాని పల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ డా ఆంజనేయులు గుడికి హ్యాపీ బెల్ భగవద్గీత అనబడే టైమర్ వాచ్ నీ విరాళంగా ఇవ్వడం జరిగింది. ఆయనమాట్లాడుతూ గుడిపై పాడే మైకుకు హ్యాపీబెల్ భగవత్గీత అనబడే ఆటోమేటిక్ టైమర్ వాచ్ ప్రతి గంటకు గుడిలోని ప్రధాన దేవత నామం చెప్పి తరువాత ఆ రోజు సంబంధిత అధిష్టాన దేవుని నామం చెప్పి టైం ఎన్ని గంటలైతే అన్ని గంటలు కొట్టి టైమ్ చెప్పి తరువాత ఒక భగవత్గీత శ్లోకం, దాని అర్థం చెప్తుంది, అంతే కాదు మిగతావాటిలా కాకుండా ప్రతి రో జు ఉదయం 5 నుండి 6 గంటలవరకు, మరియు సాయంత్రం 6 నుండి 7గంటల వరకు పాటలు వస్తుంది, ప్రతి రోజు ఉదయం 6 గంటల తరువా త ఒక అధ్యాయం భగవత్గీత ఇలా రోజుకి ఒకటి 18 అధ్యాయాలు వస్తుంది. తరువాత మళ్ళీ మొదటి నుండి వస్తుంది ఈటైమర్ అలాగే మధ్యా హ్నం 1గంటకు అన్నపూర్ణ అష్టకం వస్తుంది, ఏ రోజు కి,ఆరోజు సంబంధిం చిన నవగ్రహ స్తోత్రం వస్తుంది ఈ పరికరం రోజు 4గంటలనుండి రాత్రి 10గంటల వరకు టైం చెప్పి ఆఫ్ అవుతుంది అలాగే పాటలు ఏ రోజు సంబంధించిన దేవుని పాటలు ఆరోజు ఆటోమెటిక్‌గా వస్తుందని ఆయన తెలియజేశారు.

# గ్యాంగు హన్మంతు ఆధ్వర్యంలో క్రీడ పోటీలు



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది క్రికెట్ లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రెండో బహుమతి కీర్తిశేషులు గ్యాంగ్ బీమమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మొదటి బహుమతి రెండో బహుమతి ఇవ్వడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో గ్యాంగ్ హనుమంతు బర్ల జోషి ఎంబి హనుమంతు సింగల్ వెంకటప్ప అంజి జీకే వెంకటప్ప క్రీడాకారులు పాల్గొన్నారు

# కురుమూర్తి గిరి ప్రదక్షిణకు తరలిన భక్తులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కురుమూర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ గిరి ప్రదక్షణకు మరికల్ భక్తులు,అయ్యోధ్య రామ మందిర నిర్మాణం చేపట్టి నేటికీ ఏడాది పూర్తయిన సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు శనివారం తరలి వెళ్లారు. మరికల్ విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో కురుమూర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరగబోయే గిరి ప్రదక్షణ కార్యక్రమానికి మరికల్ నుంచి విశ్వాహిందూ పరిషత్, బజరంగ్ దళ్, బీజేపీ నాయకులు, భక్తులు యువకులు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.

# మైలాపూర్ జాతరకు ప్రత్యేక బస్సులు

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం పరిసర గ్రామాల ప్రజలకు కోసం ఈనెల 13 నుండి 14 వరకు మైలాపూర్ జాతరకు రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులు నడుపుతున్నట్లు నారాయణపేట డిపో మేనేజర్ వి.లావణ్య శనివారం రోజు ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ఈ ప్రాంత ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవలని వారు కోరారు.

# మార్కెట్‌ను సందర్శించిన కామారెడ్డి బృందం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** కామారెడ్డి జిల్లా మద్నూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్ పర్సన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, సెక్రటరీ, వర్తకులు శనివారం బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఈ నామ్ లో పత్తి క్రయవిక్రయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి డైరెక్టర్లు ఖాజా పాషా, వనం కృష్ణయ్య, లక్ష్మణ్, యాదయ్య, సత్యం గౌడ్, కిషోర్, సునీల్, అల్వాల్ రెడ్డి, మార్కెట్ సెక్రటరీ నవీన్, వ్యాపార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయను... స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండలంలో బిజెపి నీ పటిష్టం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతున్న నారాయణపేట మండల బిజెపి అధ్యక్షురాలు జ్యోతి సాయి బన్న ఒకప్రకటనలో తెలిపారు.సందర్భంగా రాజకీయంగా గత పదెళ్లనుంచి తన భర్త శాయిబాన్న ప్రోద్భలంతో రానిస్తున్నాననిఅన్నారు.ఇదివరకు బిజెపి నుంచి బైరం కొండ ఎంపిటిసి గా ప్రజా సేవా చేశానని తెలిపారు.తన సామర్థ్యాన్ని గుర్తించి మండల బిజెపి మొట్ట మొద టి మహిళా అధ్యక్షులుగా ఎన్నికున్నందుకు గర్వంగా ఉందని అన్నారు.పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండలంలో బిజెపిని పటిష్టం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు.తనను మండల అధ్యక్షులుగా ఎన్నికున్న కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

## - చేనేత అభయ హస్తం పథకం కింద సంక్షేమ పథకాల అమలుపై నేతన్నల హర్షం



**అమరచింత, మేజర్ న్యూస్:** చేనేత అభయ హస్తం పథకం కింద సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో నేతన్నలలో హర్షం వ్యక్తం చేశారు. శనివారం అమరచింత మున్సిపాలిటీలోని చేనేత సహకార సంఘం ఆవరణలో చేనేత కార్మికులు సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సీనియర్ నాయకులు దేవరకొండ లక్ష్మన్న, పారుపల్లి చింతన్న, సత్యన్నలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత కార్మికుల సంక్షేమంకై అమలు చేస్తున్న నేతన్న పొదుపు( త్రిప్ట్ పండ్), నేతన్న భద్రత, నేతన్నకు భరోసా, నేతన్నలు తయారుచేసిన పట్టు చీరల మార్కెటింగ్ సౌకర్యం లాంటి పథకాలను అమలు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు తిరుమల నరసింహ, ఒగ్గు రామలింగం, జన్ను నాగరాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో రెండవసారి 108 ఉద్యోగికి ఉత్తమ అవార్డు



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని పేరపళ్ళ గ్రామానికి చెందిన రాజ్ కుమార్ కు 108 అంబులెన్స్లో ఉత్తమ సేవలు అందించడంతో రాష్ట్రస్థాయిలో రెండవసారి ఉత్తమ ఉద్యోగి అవార్డు దక్కింది. గత పది సంవత్సరాలు నుంచి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. తన విధి నిర్వహణలో భాగంగా రాష్ట్రస్థాయిలో రెండవసారి ఉత్తమ ప్రతిభ కనబరిచి, తెలంగాణ రాష్ట్రం నుంచి నియోనేటల్ అంబులెన్స్‌లో నవజాత శిశువును రక్షించినందుకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ 108 ఉద్యోగి అవార్డును జీవీకే ఈఎంఆరఐ తెలంగాణ రాష్ట్ర108 స్టేట్ హెడ్ ఖలీదు, ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ అధికారి రవికుమార్ చే అందుకోవడం జరిగింది. రాష్ట్రస్థాయిలో రెండవసారి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగి అవార్డు మన నారాయణపేట జిల్లాకు రావడం అనేది ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని, 108 జిల్లా అధికారి రాఘవేందర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందిన రాజ్ కుమార్ ను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు,కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు అభినందించారు.

# మంచికి మారుపేరు గోనూరు యాదగిరి

## - ఆయన పేరున క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం

## - ఎమ్మెల్యే తుడి మేఘారెడి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన గోనూరు యాదగిరి స్మారకథం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన వనపర్తి క్రికెట్ లీగ్ సీజన్ 3 ని శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మొదటగా గోనూరు యాదగిరి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు అనంతరం క్రీడాకారుల పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ స్థానిక కౌన్సిలర్లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**దేవరకద్ర, మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల పరిధిలోని నాగన్న పల్లి గ్రామంలో శనివారం నడు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం నాగన్న పల్లె గ్రామానికి చెందిన అరకోటి వినోదమ్మకు కాంగ్రెస్ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్ర గొల్ల ప్రేమ్ కుమార్ యాదవ్, మండల ఓబీసీ అధ్యక్షుడు వి. గోపాల్, మాజీ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్, మాజీ ఉపసర్పంచ్ మైబు లతోపాటు పార్టీ సీనియర్ నాయకులు మేదరి శ్రీనివాసులు, పాపన్న, శ్రీధర్ రెడ్డి, మోహన్ రెడ్డి, శ్రావణ్ కుమార్ రెడ్డిల గొల్ల అంజనేయులు, నత్తి కురుమయ్య, కాంతరెడ్డి, హరిజన్ వెంకటయ్య హరిజన ఆంజనేయులు పాల్గొన్నార.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పంజుగుల గ్రామానికి చెందిన మౌనిక అనారోగ్యంతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సహకారంతో శనివారం ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం15 వేల చెక్కును బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షులు, జాగృతి నాయకులు దారమోని గణేష్ మౌనిక కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో ఉన్న పేదలకు ఎమ్మెల్సీ కవిత తమ వంతు సహాయ సహకారాలు అందిస్తారని గణేష్ పేర్కొన్నారు.

## సిసి రోడ్లకు భూమి పూజ చేసిన మార్కెట్ యార్డ్ చైర్మన్



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** ఏఐసీసీ కార్యదర్శి, చతిస్గడ్ ఇంచార్జ్,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్ .ఏ .సంపత్ కుమార్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగి దొడ్డి దొడ్డప్ప ,ఉండవెల్లి మండలం బైరాపురం గ్రామంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాండు ,సిసి రోడ్డు ఎస్సీ కాలనీలో 10 లక్షల వర్క్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మ%శీడల అధ్యక్షులు గోపాల్ , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీకాంత్, నాగరాజు, చిన్న ఆముదలపాడు మాజీ సర్పంచ్ నాగేష్ , భైరపాపూరం మాజీ సర్పంచ్ రమణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భైరపురం రాజు, ఎస్సీ సేల్ మండలం అధ్యక్షులు, మెన్నిపాడ్ మద్దిలేటి, రమేష్ , రవి, చాంద్ బాషా, పుల్లన్న, కాంగ్రెస్ కార్యకర్తలు మరియు ఇతరులు పాల్గొనడం జరిగింది.

## ఈనెల16నుండి ప్రభుత్వ పథకాల పరిశీలన

**- ఎంపీడిఓ జయరాం నాయక్**

**- రైతుబంధు,రైతు ఆత్మీయ భరోసా**

**- ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పరిశీలన**



**నవాబుపేట్ మేజర్న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు లబ్ధిచేకూర్చి, రైతుబంధు, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలపై గ్రామాలలో క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అధికారులచే దరఖాస్తుల పరిశీలన ఈనెల16వ తేదీ నుండి 20తేదీవరకు నిర్వహించాలని, ఈనెల21వ తేదీ నుండి 24 తేదీవరకు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించాలని, ఈనెల25వ తేదీనాడు పరిశీలించిన డేటాను ఆన్లైన్లో ఎంటర్ చేయాలని, మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ శనివారం వెబ్ కాన్ఫరెన్స్ సమావేశం ద్వారా తెలిపినట్లు,ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు. ఈపథకాలను గ్రామాలలో క్షేత్రస్థాయి పరిశీల నాయకులుగా, మండల తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో జయరాం నాయక్, ఎంపీఓ భద్రూ నాయక్, ఎంఏఓ కృష్ణ కిషోర్,డిటి గాయత్రి, సూపర్డెంట్ గోవిందురెడ్డిలు ఉండగా, టీమ్ మెంబర్లుగా పంచాయతీ కార్యదర్శి, అగ్రికల్చర్ అసిస్టెంట్, రెవిన్యూ అధికారి, ఏపీఓ, ఏపీఎం, టెక్నికల్ అసిస్టెంట్, ఈసీ,సిసి,అంగన్వాడీ కార్యకర్త, హౌసింగ్ అధికారి ఉంటారు. టీంలీడర్లకు, టీంసభ్యుకు ఈనెల12వ తేదీన జిల్లాస్థాయిలో సన్నాక సమావేశంకు హాజరుకావాలని, ఈనెల 13,14 తేదీలు మాత్రమే సంక్రాంతి సెలవులని ఎంపీడీవో జయరాం నాయక్ పేర్కొన్నారు.

# రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని పక్కకు పెట్టిన ప్రభుత్వం

**- స్థానిక ఎన్నికల తరుణంలో అధికార పార్టీకి గుబులు పుట్టిస్తున్న బీజేపీ**

**- బిజెపి రాష్ట్ర నాయకులు ధారసింగ్ ఆధ్వర్యంలో చేరికలు**



**చిన్నంబావి మేజర్న్యూస్:** రోజురోజుకు బలపడుతున్న బిజెపి పార్టీని చూసి కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేసేందుకు కొల్లాపూర్ తాలూకా ఇన్చార్జ్ ఎల్లేని సుధాకర్ రావు, బిజెపి రాష్ట్ర నాయకుడు ధారా సింగ్ ఆధ్వర్యంలో చిన్నంబావి మండలంలోని కొప్పునూరు, అయ్యవారిపల్లి, వెల్టూరు, బెక్కెం, చెల్లెపాడు గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు సంబంధించిన 100 మంది కి పైగా నాయకులు కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చిన్నంబావి మండలం తో పాటు కొల్లాపూర్ నియోజక వర్గంలో బిజెపి పార్టీ బలోపేతం కోసం పనిచేస్తామని స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్లేని సుధాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడవకముందే ప్రజలు అసహ్యించుకుంటున్నారని దీనికి ఉదాహరణనని చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన ప్రజలుస్వచ్ఛందంగా బిజెపిలో చేరారు అన్నారు.రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలపడుతుందన్నారు. అనంతరం రాష్ట్ర నాయకుడు ధారాసింగ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నపుడు మన నీళ్లు, మన ఉద్యోగాలు అనే నినాదాలతో లక్షల ఉద్యోగాలు వస్తాయని ప్రజలను మభ్యపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకొని పది సంవత్సరాలు కుటుంబ పాలన చేసింది గత ప్రభుత్వం. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికార కాంక్షకోసం ఆరు గ్యారంటీల పథకాలతో ప్రజలను నమ్మించి మోసం చేస్తోందని విర్శించారు రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని పక్కకు పెట్టి అధికార పార్టీ నాయకుల సొంత లాభాల కోసం పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో బిజెపి పార్టీ మరింత బలపడుతుందని మండలంలోని వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటుతుందని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీల చేరిన వారిలో ముఖ్య నాయకులు తగరం ఉగ్ర నరసింహ( టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు),తగరం నాగరాజు( గ్రామ దండోరా సంఘం అధ్యక్షుడు ), వడ్డెమాను నరసింహ (దండోరా కళాకారుడు, ప్రధాన కార్యదర్శి), కత్తి నారాయణ, నరసింహ, బాలకృష్ణయ్య, వడ్డెమాను నిరంజన్, తగరం మద్దిలేటి, కత్తి రాజ్ కుమార్, తగరం కృష్ణయ్య, వెంకటస్వామి, తోళ్ల నాగేంద్రం, తగరము ఉదయ్ కుమార్, నరేష్, అయ్యవారిపల్లి గ్రామం నుంచి చేరిన వారిలో వెంకటస్వామి, రామకృష్ణ, హొసన్న, శేఖర్ రెడ్డి, రాజు, వెల్టూరు గ్రామం నుంచి చేరిన వారిలో నాగ మద్దిలేటి, నవీన్, అజిత్, బాబి, తేజ, స్వరూప్ రాజ్, సందీప్,కార్తీక్, శివకుమార్, యువరాజు, బెక్కెం గ్రామం నుంచి చేరిన వారిలో కృష్ణారెడ్డి, హరికాంత్, రమేష్ సింగ్, వెంకటస్వామి, కాంతయ్య, శేఖర్, సందు కృష్ణారెడ్డి తదితరులు ముఖ్యులు చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎల్లెని సుధాకర్ రావు, ధారా సింగ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు జగ్గారి శ్రీధర్ రెడ్డి, గోపి నాయుడు, ఎస్సి మోర్చా మండల అధ్యక్షుడు జానీ, తగరం మనోజ్, తగరం గోవింద్, డి ఎన్ రాము, తదితరులు బిజెపి పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు

## అమ్మవారి క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి, బాల బ్రహ్మేశ్వర స్వామి, మహోత్సవంల,వార్షిక బ్రహ్మోత్సవాల ,ఆహ్వాన పత్రికలు, కరపత్రాలను ,శనివారం రోజు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ,ఆలయ కమిటీ చైర్మన్ కొంకల నాగేశ్వర్ రెడ్డిలు, ఆవిష్కరించారు. 30.01.2025 గురు వారము నుండి 03.02.2025 సోమ వారము వరకూ నిర్వహించనున్న జోగులాంబా అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవముల,మరియు 25.02.2025 మంగళ వారము నుండి 01.03.2025 శని వారము వరకూ నిర్వహించనున్న , బాల బ్రహ్మేశ్వర స్వామి, వారి మహా శివరాత్రి మహోత్సవముల ఆహ్వాన పత్రికలు, కరపత్రములు మరియు 2025 సంవత్సరము క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు .ఈ కార్యక్రమము నందు ఆలయ ఈ.ఓ. పురెంధర్ కుమార్, ఆలయ చైర్మెన్ బి. నాగేశ్వర్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు విశ్వనాథ రెడ్డి, గోపాల్, జగదీశ్వర్ గౌడ్, నాగ శిరోమణి, శ్రీమతి సరస్వతి, జగన్ మోహన్ నాయుడు, జి. వెంకటేశ్వర్లు, కే. జయరాముడు, ఏ. వెంకటేశ్వర్లు, జి. పులెందర్, గ్రామ పెద్దలు, ప్రజలు, ఆలయ అర్చకులు ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో పత్రికల పాత్ర కీలకం : జడ్చర్ల మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత





**జడ్చర్ల మేజర్ న్యూస్ :** సమాజ అభివృద్ధిలో వార్తాపత్రికల పాత్ర ఎంతో కీలకమని , జర్నలిస్టుల కృషి అమోగమని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కొనేటి పుష్పలత అన్నారు. జడ్చర్ల లోని ఆరాధ్య ఫ్యామిలీ రెస్టారెంట్ బంకేట్ హాల్లో శనివారం ఏర్పాటు చేసిన సూర్య దినపత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి పత్రికలు వారధిగా ఉండి పనిచేయాలని అన్నారు. పట్టణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరమటయ్య , కొంగలి నాగరాజు, తెలుగు సత్తయ్య, పెద్దపల్లి యాదయ్య, తిరుపతయ్య, మల్లేష్, చంద్రయ్య, డా.కేశవులు, ఆంజనేయులు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను పరిశీలించిన మహబూబ్ నగర్ ఎస్పీ డి.జానకి



**మహబూబ్నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** సంక్రాంతి పండగ సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు తమఊళ్లకువెళ్ళే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ అంతరాయాలను నివారించేందుకు జిల్లా డి.జానకి, ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ప్రతి ప్రయాణికుడు ఏ విధమైన అసౌకర్యాన్ని ఎదుర్కొనకుండా, ప్రయాణం సాఫీగా సాగేందుకు, జిల్లా పోలీసు బృందం సమర్థంగా పనిచేస్తోందని. జాతీయ రహదారి ఎన్ హెచ్-44 పై హైదరాబాద్ నుండి కర్నూలు వైపు వెళ్ళే మార్గంలో ట్రాఫిక్ సాఫీగా కొనసాగేందుకు స్వయంగా జిల్లా డి. జానకి ట్రాఫిక్ నియంత్రణను పరిశీలించారు. ప్రజల రక్షణ మరియు ప్రయాణ సౌలభ్యం కోసం కట్టుదిట్టమైన భద్రతా చర్యలను తీసుకోవడానికి అధికారులకు సూచించారు. జిల్లా ప్రజలు ఎలాంటి అనుమానాలు లేకుండా సురక్షితంగా ప్రయాణం సాగించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున బాలానగర్ ఎస్ ఐ తిరుపాజీ పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757